నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 31, జూలై 2023 | 16 పేజీలు



# సంహారం వద్దు సంస్కరణ ముద్దు

ఆయుష్షు పెంచనున్న శాఖాహారం

మెగా శాఖాహార ర్యాలీలో మంత్రి జగదీష్‌రెడ్డి




16లో...

## ఫామ్ ల్యాండ్స్ ముసుగులో
# ఆగని అక్రమాలు

- అడ్డగోలుగా నాలా కన్వనర్షన్లు
- విక్రయదారులకు తప్పని కుచ్చుటోపి
- నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికారులు
- జోరుగా సాగుతున్న రిజిస్ట్రేషన్‌లు

గుండాల ప్రభాతవార్త : ఫామ్ ల్యాండ్స్ ముసుగులో జరుగుతున్న అనధికారిక వెంచర్లపై తవ్వినాకొద్ది అక్రమాలు రోజు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. మండలంలోని మరిపడిగ, అనంతారం, వెల్మజాల తదితర గ్రామాల్లో ఫామ్ ల్యాండ్ ముసుగులో నిర్వహిస్తున్న అనధికారుగా వెంచర్లలో అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయలు గుంజుతూ ప్లాట్లను అంటగడుతున్నారన్న ఆరోపణ బలంగా ఈ ప్రాంతంలో వినిపిస్తున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయోతర భూములుగా నాలా కన్వర్షన్ చేసే సందర్భంలో పూర్తిగా ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తున్నారని ఆరోపణ బలంగా ఉన్నాయి. వాస్తవంగా గుండాల మండలంలో

వివరాలు 2 లో..



## ఊరి నుంచి
# రెవెన్యూ ఔట్..

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : దశాబ్దకాలంగా కొనసాగిన గ్రామ రెవెన్యూ వ్యవస్థ కనుమరుగవుతోంది. చెరువులు, భూములు, గ్రామ రికార్డులు చూసే రెవెన్యూ వ్యవస్థను దాదాపుగా రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆరు నెలల క్రితం గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్‌వో)ల వ్యవస్థను రద్దు చేశారు. 15రోజుల క్రితం గ్రామాలలోకానీ, పట్టణాలలో గానీ పట్టున్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్‌ఏ) వ్యవస్థను కూడా రద్దు చేశారు. పేస్కేల్ వర్తింపజేస్తూ ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే జిల్లావ్యాప్తంగా ఉన్న

2 లో..


- గతంలో వీఆర్‌వోలు, ప్రస్తుతం వీఆర్‌ఏలు
- త్వరలో ఆర్‌ఐలకు మంగళం..!
- కనుమరుగవుతున్న గ్రామ రెవెన్యూ వ్యవస్థ
- ఇతర శాఖల్లో సర్దుబాటు
- ఎన్నికలలో నిర్వహణ ఎలా?
- వీఆర్‌ఏల సర్దుబాటుకు కొనసాగుతున్న ప్రక్రియ






## వ్యాప్తి చెందుతున్న
# కళ్ల కలక

- ఎర్రగా మారుతున్న నేత్రాలు
- బ్యాక్టీరియా. వైరస్ ద్వారా సంక్రమిస్తున్న వ్యాధి
- ఆందోళన వద్దంటున్న వైద్య నిపుణులు



ప్రభాతవార్త, సూర్యాపేట : మానవుల్లో అతి ముఖ్యమైన జ్ఞానేంద్రియం కన్ను. సర్వేంద్రియాం నయనం ప్రధానం అన్నారు. ముఖంలో రెండు వైపులా అమర్చబడిన నేత్రాలు కెమెరాల వలె పనిచేస్తాయి. కాంతిని గుర్తించి నేత్ర నరాల ద్వారా మెదడుకు సమాచారాన్ని అందించే అవయవం నేత్రం. కన్ను నిర్మాణంలో మూడు పొరలు ఉంటాయి. బయటి, మధ్య, లోపలి పొరలు ఉంటాయి. దీనినే రెటీనా అంటారు. కళ్లు మెదడుకు కిటికీల వంటివి. మెదడు కంటే ముందే ప్రమాదాన్ని పసిగట్టేవి కళ్లు అని పరిశోధనల్లో వెల్లడైంది. నేత్రాలు మానవులకు

2లో...



## అయిటిపాముల
# ఎస్.బి.ఐ ఏటీఎంలో చోరీ

- రూ.23 లక్షల అపహరణ
- హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సంఘటన
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీస్



కట్టంగూర్, ప్రభాతవార్త : హైద్రాబాద్-విజయవాడ జాతీయరహదారి అయిన నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ఐటిపాముల గ్రామపంచాయతీ పరిధిలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఏటీఎంలో చోరీ జరిగి రూ.23 లక్షల సొమ్ము అపహరణకు గురైన సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. ఈసంఘటనకు సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐటిపాముల బ్రాంచ్ మేనేజర్ వెంపటి వీరబాబు పోలీసులకు అందించిన ఫిర్యాదు ప్రకారం ఐటిపాముల ఎస్‌బిఐకి చెందిన ఎటిఎంలోని రెండు మిషన్లలో డబ్బులు ఉండగా దుండగులు ఎటిఎంలోని సిసి కెమెరాలను, ఎటిఎం మిషన్‌ను పగులగొట్టి అందులోని ఒక ఒక మిషనులో

2లో...

# వ్యాప్తి చెందుతున్న కళ్ల కలక

మొదటి పేజీ తరువాయి

చాలా ప్రధానమైనందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే మనిషి జీవితం అంధకారం అవుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వ ం కూడా రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా అందజేసిన సంగతి తెలిసిందే. వారం రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో గ్రామాలన్నీ వరద ప్రవాహంతో నిండిపోయాయి. ఇప్పుడిప్పుడే గ్రామాలు వరద నుండి తేరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, సీఎస్ శాంతికుమారి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులు ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమవుతున్న తరుణంలో వాతావరణంలో మార్పు ఫలితంగా వయస్సుతో సంబంధం లేకుండా కళ్ల కలక వ్యాధి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిస్తుంది. అంటు వ్యాధి కావడంతో ఒకరి నుండి మరొకరికి సోకుతుంది. రెండు, మూడు రోజులుగా కళ్ల కలక వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టారు. సూచనలు, సలహాలు, ఇస్తున్నారు. కళ్ల కలకతో నేత్రాలు ఎర్రగా మారడం, కళ్ల నుండి నీరు కారడం, కంటి రెప్పలు ఉబ్బడం, నిద్ర పోయినప్పుడు కళ్ల రెప్పలు అంటుకు పోవడం, పుషి రావడం, నొప్పి, దురద, మంట తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదిస్తున్నారు. నివారణ చర్యల్లో భాగంగా మందులను వాడుతున్నారు. సహజంగా కళ్ల కలక బ్యాక్టీరియా, వైరస్ ద్వారా సంక్రమిస్తుందని డాక్టర్లు అంటున్నారు. బా క్టీరియా ద్వారా సంక్రమిస్తే వారం రోజుల్లో తగ్గుతుందని, వైరస్ అయితే మూడు వారాల వరకు కళ్ల కలకతో భాద పడాల్సి వస్తుందని పేరొ ్కంటున్నారు. పిల్లలకు సోకితే మాత్రం అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. పరిసరాలలో కళ్ల కలకతో ఎవరైనా ఉంటే భౌతిక దూరం పాటించాలని, వారు వాడిన వస్తువులు తాకకూడదని ఒకవేళ వస్తువులను ముట్టుకున్నా చేతులను నీటితో శుభ్రంగా కడుక్కోవాలని, కళ్ల కలక ఉన్నట్లయితే కళ్లద్దాలు వాడడం మంచిదని డాక్టర్లు అంటున్నారు. యాంటీ బయాటిక్ ఐ డ్రాప్స్, లూబ్రికాటింగ్ ఐ డ్రాప్స్ అరుదైన పరిస్థితుల్లో పెయిన్ కిల్లర్స్ వాడితే కళ్ల కలక వ్యాధిని నివారించవచ్చంటున్నారు. కళ్లు తెరిచి ఉండడంతో దుమ్ము, ధూళి, వేడి, చలి, నీళ్లు ఏదైనా ప్రభావం చూపించవచ్చు. దీంతో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనినే కళ్ల కలక అంటారు. దీనిని ఆంగ్లంలో మద్రాస్ ఐ అని అంటారు. కళ్ల కలక సాధారణ కంటి జబ్బు అయినప్పటికీ అదిలోనే నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాగ్రత్తలు పాటిస్తే అరికట్టవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. రోజుకు 10-15 సార్లు చేతులు, కళ్లు శుభ్రం చేసుకోవాలి. కళ్లు నలపకూడదు. మసాలాతో కూడిన ఆహార పదార్థాలు తినకూడదు. ఎక్కువగా మంచి నీళ్లు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలి. గాలి, నీరు, టవల్స్, జేబు రుమాళ్లు వంటి దుస్తుల కారణంగా ఒకరి నుండి మరొకరికి వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని నేత్ర నిపుణులు పేర్కొ ంటున్నారు. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. వైరస్ మరింత వేగంగా వ్యాపిస్తుంది. జాగ్రత్తలు పాటిస్తేనే సాధ్యమైనంత తొ ందరలో ఈ అంటు వ్యాధిని నివారించవచ్చు. స్వంత వైద్యంపై ఆధారపడవద్దని నేత్ర వైద్య నిపుణులను సంప్రదిం చాలంటున్నారు. యాంటా బయాటిక్ స్టెరాయిడ్స్ స్వంతంగా వాడకూడదని డాక్టర్లు అంటున్నారు. విశ్రాంతి తీసుకుంటే వారం రోజుల్లో పూర్తిగా తగ్గుతుందని, దృష్టికి హాని ఉండదని వైద్యులు భరోసా ఇస్తున్నారు. కొంత మేరకు అసౌకర్యంగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కంటి శుభ్రత చాలా అవసరమం టున్నారు. కళ్ల కలక సమస్య తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటే ఈ అంటు వ్యాధిని నివారించవచ్చు. అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ సమూహాల కారణంగా వచ్చే పొలిక్యులర్ కళ్ల కలకతో ఆసుపత్రులకు వైద్య నిమిత్తం వెళ్తున్నారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టడంలో నిమగ్నమైంది.

# ఊరి నుంచి రెవెన్యూ ఔట్

మొదటి పేజీ తరువాయి

వీఆర్ఏలను మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, పంచాయితీరాజ్, విద్య, గురుకులం, రెవెన్యూ డిపార్ట్‌మెంట్లలో సర్దుబాటు చేయనున్నారు.

### ఎన్నికల నిర్వహణ ఎలా..?

రెవెన్యూశాఖ నిర్వహించే ఎన్నికల ప్రక్రియను ప్రస్తుతం ఎన్నికల కమీషన్ చేపట్టింది. రెవెన్యూ వ్యవస్థలో ప్రధానంగా ఉన్న వీఆర్‌వో, వీఆర్ఏ వ్యవస్థ రద్దుతో ఎన్నికలు ఎలా నిర్వహించాలని రెవెన్యూశాఖ తలపట్టు కుంటుంది. అలు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే వీఆర్ఏ, వీఆర్‌వోలు వెళ్లిపోవడంతో తాము ఎవరితో పనులు చేయించుకోవాలని, ఎన్నికలకు ఎలా సిద్ధం కావాలని రెవెన్యూ అధికారులు అనుకుంటున్నారు. ప్రధానంగా వీఆర్‌వోలుగా ఉన్న వీఆర్ఏలు ప్రస్తుతం ఇతర శాఖలలో సర్దుబాటు చేస్తే వారిని ఎక్కడెక్కడ వేస్తారోనని, వారి స్థానంలో ఖాళీ ఏర్పడితే ఎలా భర్తీ చేయాలనేది ప్రశ్నార్థకంగా మారింది. ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు, పోలింగ్ బూత్‌ల నిర్వహణ, ఈవీఎంల తరలింపు వంటి ప్రక్రియలు చేపట్టడం ఇబ ్బందిగా మారుతుందని రెవెనూ ్యశాఖ అధికారులు వాపోతున్నారు. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు.

### పెరిగిన పనిభారం ..

వీఆర్‌వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో తహసిల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, అధికారులపై పనిభారం పెరిగింది. కులం, ఆదాయం, నివాసం, ధృవపత్రాలతోపాటు ఫ్యామిలీ మెంబర్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, భూరికార్డుల నిర్వహణ వంటివి రెవెన్యూశాఖ చేపడుతుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో, లా అండ్ఆర్డర్ విషయంలో కూడా రెవెన్యూశాఖనే కీలకం. ప్రస్తుతం తహసిల్దార్, ఆర్ఐ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు మాత్రమే మిగిలే పరిస్థితి ఏర్పడింది. తండాలను సైతం గ్రామ పంచాయితీలుగా చే సిన రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను రద్దు చేయడంతో ప్రజలకు సకాలంలో సేవలు అందడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

### రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లనూ సర్దు బాటు..?

ప్రస్తుతం మండల స్థాయిలోఉన్న రెవెన్యూ ఇన్‌సె ్పక్టర్లను ఇతర శాఖల్లో సర్దుబాటు చేయనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి కసరత్తు జరుగుతుందని రెవెన్యూశాఖలోని పలువురు అధికారులు అంటున్నారు. కనీసం మండల స్థాయిలో ఒకరు, ఇద్దరు ఆర్ఐలు ఉంటే అయినా పని కొనసాగుతుందని, వారినీ ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తే మరింత పనిభారం అధికారిపైనే పడుతుందని వాపోతున్నారు.

# ఫామ్ ల్యాండ్స్ ముసుగులో ఆగని అక్రమాలు

మొదటి పేజీ తరువాయి

ఫామ్ ల్యాండ్ పేరిట అనధికారిగా వెంచర్లు నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏ గ్రామంలో వెంచర్ నిర్వహిస్తున్నారో సదరు గ్రామం వివరాలు బ్రోచర్లలో వెల్లడించకుండా విలువైన లొకేషన్‌లతో పాటు ప్రాచీన్యం కలిగిన పుణ్యక్షేత్రాలు పేరు ఉపయోగిస్తూ ఆన్ లైన్‌లో అనేక సదుపాయాలు కలిగినట్లు తప్పుడు వివరాలను పొందుపరుస్తూ లబ్ధిదారులను నమ్మిస్తూ నట్టేట ముంచుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. గుండాల మండలానికి, యాదాద్రి జిల్లాకు సంబంధం లేని ప్రదేశాన్ని చూపుతూ ఫామ్ ల్యాండ్స్ ముసుగులో ప్లాట్లను అంటగడుతున్న సంఘటనలు సైతం ఈ ప్రాంతంలో లేకపోలేదు. కాగా వాస్తవంగా వెంచర్లు నిర్వహించే రియల్ దందా వ్యాపారులు ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేస్తూ కొనుగోలు చేసిన భూములు యాదాద్రి జిల్లాకు సంబంధం లేని ప్రదేశాన్ని చూపుతూ అమాయక ప్రజలకు అంటగడుతున్నారన్న సంఘటనలు ఈ ప్రాంతాలలో కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే ఫామ్ ల్యాండ్ పేరుతో అభివృద్ధి చేసే రియల్ దందా వ్యాపారులు 33 ఫీట్ల వెడల్పుతో కలిగిన రోడ్లు, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్ పార్కు, సైకిల్ ట్రాక్, బీచ్ వాలీబాల్, ఫ్యామిలీ కాటేజెస్, 12 సంవత్సరాలు మెయింటినెన్స్ చేయడంతోపాటు కొనుగోలు చేసే గుంట భూమిలో 15 శ్రీ గంధం మొక్కలు పెంచడంతోపాటు రైతు బీమా, రైతు బంధు, ధరణి పాస్ పుస్తకం ఇప్పించడం జరుగుతుందంటూ ఆకర్షణీయమైన కరపత్రాలు, బ్రోచర్లు తయారు చేస్తూ వెబ్ పోర్టల్‌లో చేస్తున్న ప్రచారానికి అమాయక ప్రజలు సదర్ భూములను చూడకుండానే నేరుగా మండల కేంద్రంలోని ధరణి రిజిస్ట్రేషన్‌లో పట్టాల మార్పిడి చేసుకున్నట్లు తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో మాత్రం భూములు కొనుగోలు చేసిన ప్రదేశంలో మాత్రం ఏదైతే బ్రోచర్లలో, కరపత్రాలలో లబ్ధిదారులులబోదిబోమంటున్నారు. ఆన్‌లైన్‌లో ఆకర్షణీయమైన బ్రోచర్లు కరపత్రాలను పొందుపరుస్తూ ఈ ప్రాంతంలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని, జాతీయ రహదారిని చూపిస్తూ వెంచర్ నిర్వహించే వాస్తవ ప్రదేశాన్ని పేర్కొనకుండా ఇతర జిల్లాల ప్రదేశాన్ని చూపిస్తూ భూముల కొనుగోలు లబ్ధిదారులను నమ్మిస్తున్నట్లు తెలుస్తుంది. కాగా గుంట చొప్పున భూములు కొనుగోలు చేసిన లబ్ధిదారులకు ధరణి రిజిస్ట్రేషన్ ద్వారా పట్టాల మార్పిడిని చేయిస్తూనే అదే భూములను నాలా కన్వర్షన్ పేరిట ప్రొసిడింగ్‌లను జారీ చేయిస్తూ నిబంధనలకు విరుద్ధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఓపెన్ ప్లాట్లుగా గజాలాల్లో దర్జాగా రిజిస్ట్రేషన్‌ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. వాస్తవంగా నాలా కన్వర్షన్ తర్వాత ఓపెన్ ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో ప్రభుత్వం నుంచి అధికారిక లేఔట్‌గా అనుమతులు పొందారా లేదా అన్న కోణంలో పరిశీలన చేయకుండానే కేవలం నాలా ప్రొసిడింగ్‌పైన ఆధారపడి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులు పట్టాల మార్పిడి చేస్తున్నట్లు సమాచారం కాగా ఓపెన్ ప్లాట్లుగా గజాలలో పట్టాలు మార్పిడి చేసుకునే వెంచర్లలో 10 శాతం భూమిని ప్రజల మౌలిక సదుపాయాల నిమిత్తం, సదరు గ్రామపంచాయతీల పేరు మీద పట్టాల మార్పిడి చేసి ఉండాల్సి ంది. ఇటువంటి పరిస్తితి గుండాల మండలంలో ఎక్కడ కనిపించకపోయినా ఫామ్ లాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ తొలుత వ్యవసాయ భూములుగా తహసిల్దార్ కార్యాలయంలో గుంట చొప్పున రిజిస్ట్రేషన్ కొనసాగిస్తున్నారు. కొద్ది రోజులకే సదరు భూములను నాలా కన్వర్షన్ చేస్తూ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దర్జాగా అవే భూములు ఓపెన్ ప్లాట్లుగా రిజిస్ట్రేషన్‌లో గుంట చొప్పున పట్టాలు పొంది నాలా కన్వర్షన్ చేసుకునే లబ్ధిదారుల భూములు వ్యవసాయ యోతర అభివృద్ధి పనులకు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న కోణంలో కనీసం క్షేత్రస్తాయిలో పరిశీలన చేయకుండానే దర్జాగా 24 గంటల్లోనే నలా కాన్వర్షన్ జరుగుతుంది. మండలంలోని అనంతారం గ్రామంలో అనధికారిక వెంచర్ నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి భూములు సుద్దాల చెరువులో మునిగిన భూములను సైతం వ్యవసాయ యోతర భూములుగా నాలా కన్వర్షన్ పొంది ఓపెన్ ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చేసేందుకు తన పలుకుబడిని ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూపొందించిన మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వం ఆదాయానికి అటు గండి కొట్టడంతో పాటు ఇటు అమాయక ప్రజలను నట్టేట ముంచే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేశించకుండా సంబంధిత అధికారులు స్పందించి ఏ మేరకు కొరడా జలపిస్తారో వేచి చూడాల్సి ందే.

# అయిటిపాముల ఎస్.బి.ఐ ఏటీఎంలో చోరీ



మొదటి పేజీ తరువాయి

నుంచి రూ.23లక్షల 16వేల రూపాయలను అపహరించుకుపోయారు. కాగా మరో మిషన్‌ను పగులగొట్టేందుకు విఫలయత్నం చేసినప్పటికీ వారి ప్రయత్నం సఫలంకాలేదు. కాగా బ్యాంకునకు శనివారం, ఆదివారం వరుస సెలవులు కావడంతో దొంగలు పక్కా ప్రణాళికతతోనే ఈ చోరీకి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఈ సంఘటన ఆదివారం తెల్లవారు జామున 2.30గంటల నుంచి 3.00గంటల ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తోంది.

పోలీస్ ఉన్నతాధికారుల సందర్శన.. కాగా సంఘటన జరిగిన కట్టంగూర్ మండలంలోని అయిటిపాములలోని ఎస్‌బిఐ ఎటిఎంను ఆదివారం మధ్యాహ్నం పోలీస్ ఉన్నతాధికారుల బృందం సందర్శించింది. నల్లగొండ డిఎస్‌పి నర్సింహారెడ్డి, అడిషనల్ ఎస్‌పి ప్రసాద్‌లు సందర్శించి సంఘటన జరిగిన ప్రదేశాన్ని బ్యాంకు అధికారుల నుంచి, స్థానికుల నుంచి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాలిగౌరారం సిఐ ఆధ్వర్యంలో నేరస్తుల ఆచూకీ కొరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈమేరకు శాలిగౌరారం సిఐ పర్యవేక్షణలో కట్టంగూర్ ఎఎస్‌ఐ అంజాద్‌అలీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కాగా ఈ చోరీలో ముగ్గురు వ్యక్తులు పాల్గొని వారు పవర్ గ్యాస్ కట్టర్లతో ఈ చోరీకి పాల్పడ్డట్లు సమాచారం. జాతీయ రహదారిపై ఎటిఎంను పగులగొట్టి ఇంత పెద్దమొత్తంలో చోరీకి పాల్పడటం ఒకింత పోలీసులకు సవాల్‌గానే మారిందని చెప్పవచ్చు.

# జిపి కార్మికులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**నాంపల్లి, జూలై 30 ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారం కోసం గత 25 రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఆదివారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయితీ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనం అమలు చేయాలన్నారు. జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శుల హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయితీ కార్మికుల జెఎసి నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమణకు చొరవ చూపాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, దూడల భిక్షం, దాచేపల్లి నరసింహ, సింగిల్‌విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, ఏరెడ్ల రఘుపతిరెడ్డి, నారాయణరెడ్డి, దుర్గయ్య, హరీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డిని పరామర్శించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**నాంపల్లి, జూలై 30 ప్రభాతవార్త**



మండల బిజెపి నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డిని ఆదివారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిజెపసి జాతీయ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వారి నివాసంలో పరామర్శించారు. సంజీవరెడ్డి నాయనమ్మ ఇటీవల మృతి చెందడంతో సంజీవరెడ్డిని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# మృతుల కుటుంబాలకు నగదు అందజేత

చిట్యాల రూరల్, జూలై 30 (ప్రభాతవార్త)

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సామ యాదిరెడ్డి, సుంకరి యాదమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతి చెందిన ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పంపించిన రూ. 20 వేల నగదును ట్రస్టు సభ్యులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, దోటి భిక్షం, ఎండి బషీర్, పోలగోని శంకరయ్య, వేముల లింగయ్య, అనంతుల శంకరయ్య, సాగర్ల రాములు, మర్రి రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చిట్యాల, జూలై 30 (ప్రభాతవార్త)

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఎంఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని లబ్ధిదారులు హాజరు కావాలని ఆయన ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# సామాజికవేత్త బిఎల్ఆర్‌కు సన్మానం

మాడ్గులపల్లి, జూలై 30 (ప్రభాతవార్త)



సామాజిక వేత్త మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డిని ఆదివారం టిబిఆర్ఎస్ జిల్లా ఇంచార్జి పుల్లెం సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బిఎల్ఆర్‌ను శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఈశ్వరబంధం, కళ్యాణమస్తుతోపాటు కరోనా సమయంలో కరోనా కిట్ పంపిణీ లాంటి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మడబోయిన అర్జున్, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుట్టల కృపయ్య, ఎంపిటిసి బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన బుడిగే పెంటయ్య గౌడ్

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ మత్స్యకారుల సంఘం చైర్మన్‌గా బత్తిం బాలరాజు, వైస్ చైర్మన్‌గా ఎర్రె మల్లేశం ఎన్నికైనందున వారిని ఆదివారం రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ సన్మానించారు. జిల్లా ఎస్‌సి సెల్ కార్యదర్శి చల్లూరు చిన్న పోచయ్య, పిట్టల కృష్ణమూర్తి, గొరెనుకల సంజీవ, బోయిని సిద్ధులు, బత్తిం నర్సింహులు, పిట్టల సాయిలు, తుమ్మల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

రాజాపేట (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం నాటికిక 25వ రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మర్రి యాకయ్య మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు పదుల వయస్సులో అర్ధశతాబ్దపు జ్ఞాపకాలు

## - అలరించిన 1974- 75 బ్యాచ్ గెట్ టూ గెదర్

గరిడేపల్లి, జూలై30 (ప్రభాతవార్త)

వారందరిది ఆరుపదులు దాటిన వయస్సు ఈవయస్సులో పాఠశాలలో 7వతరగతి నుంచి పదవతరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులందరు గెట్ టూ గెదర్ ఏర్పాటు చేసుకున్నారు. ఆరుపదుల వయస్సులో అర్ధశతాబ్దపు తియ్యటి జ్ఞాపకాలను అందరు పంచుకున్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలోని ప్రభుత్వ పా ఠశాలలో 1974- 75 సంవత్సరంలో చదివిన విద్యార్థులందరు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. అప్పటి విద్యార్థులు నేడు ఆరు పదుల వయస్సు దాటి వివిధ హోదాల్లో ఉన్నారు. అయినప్పటికి స్నేహితులు అందరు అనుకుని ఈకార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకున్నారు. సుమారు 50 సంవత్సరాల అనంతరం అందరు ఒకే దగ్గర అది తాము చదువుకున్న పాఠశాలలో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకోవటం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. వారు చదువుకున సమయంలో విద్యను బోదించిన



ఉపాధ్యాయులను ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పాఠశాల అభివృద్ధికి హితోదికంగా సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామని పూర్వవిద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో లింగబోయిన రామకృష్ణ, పయిడిమర్రి నర్సింహరావు, నక్క మట్టయ్య, జోగు వెంకటరెడ్డి, సుందరి లక్ష్మీనారాయణ, వేనేపల్లి సత్యనారాయణ, అందె వెంకటేశ్వర్లు, జోగు శంభిరెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## బిజెపి నాయకులు డా.పల్నాటి వెంకటరెడ్డి

మాడ్గులపల్లి, జూలై 30 (ప్రభాతవార్త)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు పివిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ డా.పల్నాటి వెంకటరెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండల గుర్రప్పగూడెం గ్రామంలో ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధృడమైన సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుస్థిరమైన అభివృద్ధిని సాధిస్తూ ప్రపంచంలో భారతదేశం గౌరవాన్ని ఇనుమడింప చేస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు తీసుకుని వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీని బలమైన శక్తిగా మార్చాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పల్నాటి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిక్షమయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎంఎల్ఎ

వేములపల్లి, జూలై 30 (ప్రభాతవార్త)

వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ శీలం పెద్దబిక్షమయ్య(89) ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డి బిక్షమయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను కప్పి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిక్షమయ్య మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన తంగెళ్ల లచ్చమ్మ అనారోగ్యంతో మరణించారు. లచ్చమ్మ మృతదేహానికి జూలకంటి శ్రద్ధాంజలి ఘటించారు. బిక్షమయ్య మృతికి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్; రావులపెంట గ్రామ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి సంధ్యాల శ్రీరామ్ రెడ్డి, వార్డు సభ్యుడు శీలం సైదులు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, సిపిఎం గ్రామశాఖ అధ్యక్షుడు కందుల నాగిరెడ్డి, పోలబోయిన వరలక్ష్మీ, శీలం చిన్నసైదులు, సీతారాములు, శ్రీరాములు, తదితరులు జోహార్లు అర్పించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బరిగె బాలయ్య అనారోగ్యంతో మరణించడంతో వారిని పరామర్శించి, రూ.2,500 ఆర్థిక సహాయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్ యాదవ్, బరిగె మహేందర్, గ్రామబూత్ అధ్యక్షులు తాటికొండ నరసింహులు, కనకరాజు, శ్రీకాంత్, ప్రకాష్, కొండయ్య, మహేందర్, వెంకటయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి, జూలై 30 (ప్రభాతవార్త)

సిపిఎం సీనియర్‌నాయకుడు, వేములపల్లి-2 ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య ప్రణీత్‌రెడ్డి మామ చల్లబొట్ల లక్ష్మారెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఎ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సిపిఎం నాయకుడు చల్లబొట్ల లక్ష్మారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్; వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన, మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి, మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సిపిఎం జిల్లా, మండల కమిటీ సభ్యులు, నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



వేములపల్లి, జూలై 30 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ సేవలు అభినందనీయమని రావులపెంట సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన శీలం పెద్దబిక్షం మృతిచెందగా ఆదివారం మృతుని అంత్యక్రియలకు హాజరైన బంధువులు, కుటుంబ సభ్యులు 300మందికి అవసరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు కందుల నాగిరెడ్డి, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు శీలం సైదులు, రేవెల్లి రామచంద్రు, ఎస్‌సి సెల్ నాయకుడు కత్తుల సైదులు, బిఆర్ఎస్ నాయకులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, ధరణికోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీత్లా భవాని పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

*కోదాడ రూరల్, జూలై 30 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మంగలితండాలో ఆదివారం గిరిజనుల ఆరాధ్య దైవం శీత్లా భవాని(తీజ్) పండుగలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ గిరిజనులు సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తరువాత శీతల భవాని పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన్నారు. పంటలు పుష్కలంగా పండాలని, పశు, ఆటవీ సంపద పెరగాలని ఎవరూ రోగాల బారిన పడకుండా అందరూ బాగుండాలని జరుపుకునే ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లి శీతలా దేవి పండుగను ప్రతి ఏటా



ఐకమత్య ంతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మంచి పంటలు పండి రైతులకు మంచి దిగుబడి వచ్చే విధంగా అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, గ్రామ సర్పంచ్ రమావత్ పద్మ జబ్బార్, ఉపసర్పంచ్ వాసు, గ్రామ పాలకవర్గ సభ్యులు సావిత్రి, నాగ, లచ్చు, యువత అధ్యక్షులు సింహాద్రి, వీరయ్య, గ్రామ పెద్ద కాపు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటింటికి హరితహారం మొక్కల పంపిణీ

*నడిగూడెం, జూలై 30 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో ఇంటింటికి హరితహారం మొక్కలను ఆదివారం సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, వార్డు సభ్యులు పంపిణీ చేశారు. ఇంటికి ఆరు మొక్కల చొప్పున అందజేశారు. మొక్కలను ఇళ్ల పరిసరాల్లో నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్‌కె నసీమా, వార్డు సభ్యులు దున్నా రాజు, గంగరాజు, కాసాని వెంకన్న, ఎస్‌కె ఖలీల్, జలీల్, భోనగిరి ఉపేందర్, వీరబాబు, ఉదయ్, శ్రీను, పంచాయితీ కార్యదర్శి రాము, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమాకు ధరఖాస్తులు చేసుకోవాలి

*మునగాల, జూలై 30 ప్రభాతవార్త*

ఈ ఏడాది జూన్ 18వ తేదీ వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు, ఇంతకు ముందు రైతు భీమా పథకానికి ధరఖాస్తులు చేసుకోని రైతులు ఆగస్టు 5వ తేదీ వరకు రైతు భీమా పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి బి. అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తుపారంతో పాటు పట్టాదార్ పాస్‌పుస్తకం, పట్టాదార్ ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఆయా క్లస్టర్ల పరిధిలోని రైతు వేదిక కార్యాలయాల్లో ఏఈవోలకు ధరఖాస్తులను పట్టాదారు స్వయంగా అందజేయాలన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

*నడిగూడెం, జూలై 30 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని గ్రామపంచాయితీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ అన్నారు. కార్మికుల సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరడంతో ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని, వెంటనే జెఎసి నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందన్నారు. వేతనాలపు పెంచి కార్మికుల సర్వీస్‌ను క్రమబద్దీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, నాయకులు రవిచంద్ర, పరశురాములు, తిరుపయ్య, లక్ష్మీనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో చోరీ

*మునగాల, జూలై 30 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని రెండు దేవాలయాల్లో చోరీకి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయం, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి హుండీలను పగులకొట్టి చోరీకి పాల్పడినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సిఐ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్నటువంటి ఈ రెండు ఆలయాల్లో చోరీలు జరగడం గమనార్హం. గతంలో సీఐ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ఒక ఇంట్లో చోరీకి పాల్పడిన విషయమై నేటి వరకు ఎలాంటి ఆచూకీ లభించకపోగా తిరిగి రెండు దేవాలయాల్లో చోరీకి పాల్పడడం పట్ల గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సర్కిల్ కార్యాలయ సమీపంలోనే చోరీలు జరుగుతున్న విషయమై బయటకు పొక్కకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవడం విశేషం. ఇదేమిటని వివరణ కోరగా చిన్నపాటి సంఘటనలు జరిగాయని, కొద్ది మొత్తంలో నగదు చోరీకి గురైనట్లు చెబుతూ దాటవేస్తున్నారు. ఈ విషయమై ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ

## దేవరకొండ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రనాయక్

*కొండమల్లేపల్లి, జూలై 30 ప్రభాతవార్త*



త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మొహర్రం పండుగను పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో ఎంఎల్ఏ రవీంద్రకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింల ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలుస్తుందని ఆయన అన్నారు. హిందువులు హసన్, హుస్సేన్, ఆశన్న, ఊశన్న అనే పేర్లతో పీర్లను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ, నాటివారి త్యాగాలను పేరుపేరున కీర్తిస్తూ త్యాగానికి చిహ్నంగా నిప్పుల గుండాలపై నడుస్తారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూ నాయక్, స్థానిక సర్పంచ్ గన్నెబోయిన లింగం యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు పంగా లాలయ్య, మాజీ సర్పంచులు యాదయ్య, రాము, ఉపసర్పంచ్ రామలింగం, అర్వపల్లి నర్సింహ, మల్లయ్య, జంగిర్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మిత్ర అన్నదానం

*కొండమల్లేపల్లి, జూలై 30 ప్రభాతవార్త*

దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర లయన్‌స ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘంటమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సాలిడార్ బధిరుల పాఠశాల కొండమల్లేపల్లి నందు విద్యార్థులు 100మందికి మధ్యాహ్న భోజనం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్ర క్లబ్ దేవరకొండ అధ్యక్షులు లయన్స్ అంకం చంద్రమౌళి, కార్యదర్శి లయన్స్ కూరెళ్ల కృష్ణచారి , కోశాధికారి లయన్స్ మాకం మహేష్, రీజినల్ ఛైర్మన్ యేల యాదయ్య, జోనల్ ఛైర్మన్ చెరిపల్లి విజయలక్ష్మీ, పిజెఎంఎఫ్ గాజుల రాజేష్, లయన్స్ మాదిరెడ్డి సంధ్యారెడ్డి, వెంకటేశ్వర్లు, మోర అశోక్, చెరిపల్లి బాలరాజు, వనం శ్రీనివాసులు, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.




# గ్రామీణ వైద్యుల కార్యవర్గం ఎన్నిక

*నడిగూడెం, జూలై 30 ప్రభాతవార్త*



మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు కె. నాగభూషణం, ప్రధాన కార్యదర్శి సైదులు, కోశాధికారి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గురుస్వామి, ఉపాధ్యక్షులు కనకరత్నం, వెంకట్, సహాయ కార్యదర్శులుగా నరేష్, సందీప్, అర్జున్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎల్లయ్యలను ఏకగ్రీవంగా ఎను న్నుకున్నారు. ఈ సందర ్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

# రేపు పెన్షనర్స్ భవన్‌లో

## ఉచిత కంటి వైద్య శిబిరం

*కోదాడ టౌన్, జూలై 30 ప్రభాతవార్త*

విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ వారి ఆధ్వర్యంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హన్మకొండ వారిచే మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీస్, జర్నలిస్టులు, హెల్త్ ఇన్స్యూరెన్స్ ఉన్నవారికి, కుటుంబ సభ్యులకు నగదు రహిత ఆపరేషన్లు చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ, ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న వారికి ఉచితంగా చెకప్‌లు చేసి అవసరమైన ఆపరేషన్లు చేస్తామన్నారు. ఆపరేషన్లు అవసరం ఉన్న వారికి ఉచిత రవాణా, వసతి, భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి నెలలో మొదటి మంగళవారంతో పాటు మూడవ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నందున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# త్యాగాలను ప్రతీక మొహర్రం మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



కొండమల్లేపల్లి, జులై 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో మొహర్రం వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. వైస్ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఇతర ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ నేనావత్ బాలు నాయక్‌కు సాదర స్వాగతం పలికారు. అనంతరం దర్శనం చేసుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు పార్టీలకు అతీతంగా ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకునే మొహర్రం పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలందరికీ మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, టిపిసిసి సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్; నాయిని మాధవరెడ్డి, డిసిసి కార్యదర్శి లెండాల మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, ఎంపిటిసిలు జగన్, రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చనబోయిన లాలయ్య, బచ్చనబోయిన యాదయ్య, యువ నాయకుడు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, పంగ యాదయ్య, బొడ్డులపల్లి సంజీవ, కాసర్ల నర్సింహ, షేక్ పాషా, రామకృష్ణ, అందుగుల ముత్యాలు, ఎంఆర్‌పిఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాత దేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, జులై 30 ప్రభాతవార్త



కాల్వపల్లి తాత దేవుని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ దర్శించకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎంపిటిసి రమావత్ నర్సింహ, రమావత్ కొండలు, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ; రమావత్ రామ్‌కోటి పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వను పరిశీలించిన బిజెపి రాష్ట్ర నాయకులు

బీబీనగర్, జూలై 30 ప్రభాతవార్త



ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలలకు లక్ష్మీదేవిగూడెం గ్రామం దగ్గర బునాదిగాని కాల్వకు పడిన గండిని ఆదివారం బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు బునాదిగాని కాల్వకు పడిన గండిని, రుద్రవెల్లి గ్రామంలోని మూసీ బ్రిడ్జీలను సందర్శించారు. కాలువ ద్వారా పై నుంచి వచ్చే వరద నీటి వల్ల గ్రామంలోని దిగువ ఉన్న పొలాలు అన్ని నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కాలువకు పడిన గండి మూలంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా కాలువకు పడిన గండిపి పూడ్చివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గోళి మధుసూదన్‌రెడ్డి, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుక్కంటి జంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చిక్క కృష్ణ, సాంబమూర్తి, దోనూరి వీరారెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, మాయ దశరథ, బలరాం, గోపాల్‌రెడ్డి, ఆముదాల రాజేందర్, బరల ఐలయ్య, ఇంజమూరి ప్రభాకర్, కాటం మైసయ్య, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్, మురళి, వెంపటి సుదర్శన్, సత్యనారాయణ, విజయ భాస్కర్‌రెడ్డి, రోహిత్ తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జూలై 30 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన పాండాల రాజయ్య మృతి చెందగా, ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బొర్ర సంతోష రమేష్, ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు ఎరుకల సత్యనారాయణ, దర్శన్, బండ అశోక్, కోట్ల పెంటేష్, పాండాల సురేష్, నాగరాజుచారి, రమేష్ తదితరులున్నారు.



## ఎంజెఎఫ్ జిల్లా ఇంచార్జీగా ఊదరి శ్యామ్

చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త

మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ఇంచార్జీగా ఊదరి శ్యామ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంచు అశోక్ నియమాక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా శ్యామ్ మాట్లాడుతూ పెండిగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనను నియమించిన ఎంజెఎఫ్ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్, గాదె రమేష్, ఊదరి వెంకటేష్ మహాజన్, జీడిమెట్ల రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## 25వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల దీక్షలు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 30 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్మికుల నా య్యయమైన సమస్యలను పరిష్కరించాలని డిమండ్ చేస్తూ ఎంపిడిఓ కార్యాలయం ముందు జెఎసి ఆద్వర్యంలో కార్మికులు చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి 25వ రోజుకు చేరాయి. దీక్షల సందర్భంగా జెఎసి ప్రధాన కార్యదర్శి లోడె యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్‌లో కార్మికుల సమస్యలపై సమీక్షించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోలగోని జంగయ్య, ముత్యాల చంద్రకాంత్, బాస్కర ఈశ్వర్, దొడ్డి యాదయ్య, విజయ్, కోమ, లక్ష్మమ్మ, భాగ్యమ్మ, ఉమారాణి, సైదులు, రవి, వీరస్వామి, సత్తయ్య, యశోద, యాదమ్మ, అంశమ్మ తదితరులున్నారు.

## ఘనంగా బోనాల పండుగ

సంస్థాన్‌నారాయణపురం, జూలై 30 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని కొత్తచెరువు పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో ఊరేగింపు నిర్వహించి దేవాతామూర్తులకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల సందర్భంగా బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న చౌటుప్పల్ వాసులు

చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లో గత కొద్ది రోజులుగా సినీ పక్కీలో వరుస దొంగతనాలు చోటు చేసుకోవడంతో పట్టణ వాసులు బెంబేలెత్తుతున్నారు. ఈ నెల 28న అర్ధరాత్రి పట్టణంలోని న్యూ విశ్వకర్మ కాలనీలో నివాసం ఉంటున్న పెరికేటి నగేష్ ఇంట్లోకి ప్రధాన ద్వారంకు పెట్టిన గడియను కిటికీలో నుంచి చాకచక్యంగా గడియ తీసి ఇంట్లో అందరు ఉన్న సమయంలోనే గుర్తు తెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 10 తులాల బంగారం, కొంత నగదును అపహరించుకెళ్లారు. అదే విధంగా అదే కాలనీలో నివాసం ఉన్న కట్టా సుబ్రమాన్యం ఇంట్లోకి చొరబడి సుమారు రూ.40 వేల విలువచేసే కొంత బంగారం, డబ్బును అపహరించుకెళ్లారు. తాజాగా శనివారం అర్ధరాత్రి సమయంలో వలిగొండ రోడ్డులో గల నరేందర్ ఇంట్లో వెనుక నుంచి వచ్చిన దుండగులు వచ్చి ప్రదాన ద్వారం పక్కన ఉన్న కిటీకి ద్వారా ప్రధాన ధ్వరంకు ఉన్న గడియన తీసి ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో బీరువా, సూట్‌కేస్‌లను సదురుతున్న సమయంలో ఇంటి యజమాని నరేందర్ మూత్ర విసర్జన కోసం నిద్ర లేశాడు. ఆ సమయంలో ఇంటి ప్రధాన ద్వారం తీసి ఉండటంతో అనుమానం వచ్చి బయటికి వెళ్లి గడియ వేస్తున్న తరుణంలో ఇంట్లో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి అతడిని నెట్టుకుంటూ బయటికి పరారు అయ్యాడు. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న బంగారు, వెండి ఉంగరాలు, రెండు ఫోన్లు చోరీకి గుయ్యాయి. ఈ మేరకు పోలీసులు ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని ధర్యాప్తు జరిపారు. ఆదారాలను సేకరించారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం : చలమల్ల

చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ నియోజవకర్గ ఇంచార్జీ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. పీపల్‌పహాడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన చెరుకు మహేష్, రాచకొండ శ్రీనుచారి, వరికుప్పల మహేష్, మాదగోని గణేష్, ఎర్ర నరేష్, నరేష్, భాస్కర్, రమేష్ తదితరులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాలను వేసి స్వాగతం పలికారు. రానున్న ఎన్నిలక్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లెంకి వెంకటేశం, బత్తుల శ్రీహరి, నర్సింహా, వెంకటేశం, రాజు, అర్జున్, నాగరాజు, మహేష్, సాయి, శ్రీకాంత్ తదితరులున్నారు.



## మరోసారి మానవత్వం చాటుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్



*నల్లగొండటౌన్ జూలై 30 ప్రభాతవార్త*

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న గడ్డం నవీన్ ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందు లతో మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన గుత్తా వెంకటరెడ్డిమెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఆదివారం స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.15 వేలు ట్రస్ట్ ద్వారా అందజేశారు. గుత్తా అమిత్‌రెడ్డి తరపున బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు అయితగాని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి పాల్గొని వారి కుటుంబసభ్యులకు అందజేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం



*నార్కట్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం మిత్రుల పలకరింపులు, అలనాటి జ్ఞాపకాల మేలుకొలుపులతో ఘనంగా జరిగింది. పట్టణ కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మగారెండన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన సమ్మేళణంలో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు మిత్రులతో కలిసి అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ప్రస్తుతం ఉన్న స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా గడిచింది. ఈ సందర్భంగా తమ గురువులను ఘనంగా సన్మానించి వారిపట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఒకపై ఒకరికికొకరు ఎల్లవేళలా సహాయసహకారాలను అందించుకోవాలని, తమ వల్ల సమాజంలో కూడా ఒదో ఒక మంచి జరిగేలా సేవా కార్యక్రమాలలో కలిసి పని చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , శంకర్, రవీందర్, అలివేలు, సుధాకర్, రషీద్, బలరాం, లక్ష్మారెడ్డి, రామకృష్ణ, శ్రీధర్, అపర్ణ, యోగేంద్రనాథ్ పూర్వ విద్యార్థినీ విదద్యార్థులు మురళి, శేఖర్, సైదులు, సరిత, అంజలి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి

*నూతనకల్ 30 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన జూలూరి కనకచారి శనివారం రాత్రి మృతి చెందగా వారి మృతదేహంపై పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని స్థానిక ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, సైదులు, గణేష్, శంకర్, సతీష్, రామన్న తదితరులు ఉన్నారు.

## ఐఐటి విద్యార్థికి అపన్న హస్తం అందించిన చీఫ్ ఇంజనీర్ రామయ్య



*నాగార్జునసాగర్, జులై 30, ప్రభాతవార్త:*

విద్యార్థులకు కష్టపడి చదువుకున్నప్పుడే తమలక్ష్యాలను చేరుకుంటారని విద్యుత్ శాఖకు చెందిన చీఫ్ ఇంజనీర్ రామయ్య అన్నారు. ఆదివారం స్థానిక రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు కొండ ప్రతాప్ మొదటి వర్థంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హాజరైనారు. అనంతరం ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మేరావత్ బాలచందర్ ఐఐటి ఖరగ్పూర్‌లో సీటు సాధించిన విద్యార్థిని కృష్ణ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ సాగర్‌లో ప్రశాంత వాతావరణం ఉంటుందని అందుకు తగ్గట్టుగా విద్యార్థులు ఉన్న చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉన్నత పదవులు పొందాలని అన్నారు. అనంతరం విశ్రాంత డిఐజి మురళి మాట్లాడుతూ నాగార్జునసాగర్ వాతావరణం అహ్లాదకరంగా ఉంటుందని ఇక్కడ చదువుకున్న విద్యార్థులు లక్ష్యంతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. విశ్రాంత డిఐజి మురళి, బిసిసంక్షేమ సంఘం సాగర్ నియోజకవర్గం కార్యదర్శి రాందాసు, చీఫ్ ఇంజనీర్ బత్తుల రామయ్య, జి. పురుషోత్తం, ప్రసాద్, పురుషోత్తం, ఈఈ కృష్ణకుమార్, ఇస్మాయిల్, యాదగిరి, ప్రిన్సిపల్ దార పాండయ్య, చింతపల్లి వెంకటయ్య, బంగారు ఉపేంద్రచారి, శ్రీదేవి, అనసూయ, మానస, యాదగిరి తదితరుతు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



*నల్లగొండటౌన్ జూలై 30 ప్రభాతవార్త*

నల్లగొండ మున్సిపాల్టీ 17వ వార్డు అర్జాలబావి గాయత్రినగర్‌లో నూతనంగా నిర్మించే అభయాంజనేయ ఆలయ నిర్మాణానికి ఆర్.కె.ఎస్.ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ రూ.50వేల విరాళం ప్రకటించారు. ఈ కార్య క్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్, ట్రెజరర్ సిహెచ్.శ్రీనాథ్, వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ టి.కృష్ణ, గుడి ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్, సెక్రటరీ మురళాధర్‌రెడ్డి, ట్రెజరర్ నరేందర్, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్, వెంకట నర్సయ య్య, కేశవరెడ్డి, చందూలాల్, రామ్మోహన్, వెన్యానాయక్, ఇంద్రారెడ్డి, అంజయ య్య, శివారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండు గీయించుకుని నిరసన తెలిపిన కార్మికులు

*నార్కట్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త*



తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని, ఉద్యోగాలు పర్మినెంటు చేసి కారోబార్‌లకు సహాయ కార్యదర్శులుగా పదోన్న కల్పించాలని, జీవిత భీమా , కనస వేతనం వంటి సమస్యలపై పోరాడుతూ ఈ నెల 6వ తేదినుండి గ్రామ పంచాయితీ కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 25 రెజులకు చేరిన సందర్భంగా నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ కార్మికులు ఎం.డి.షకీల్ ఆదివారం సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ ఆధ్వర్యంలో గుండు గీయించుకుని వినూత్నంగా తమ నిరసనను తెలిపారు. ప్రభుత్వం వెంటనేస్పందించి తమ వేతలను తీర్చాలని, తమకు న్యాయం చేయాలని ముక్త కంఠంతో కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద యల్లయ్య, నాయకులు ఎండి గౌసుద్దీన్ ,శివశంకరప్ప, సామ సునీత, గోసుల వెంకటేశం, చిక్కుల రమేశ్, దండు లింగయ్య, లింగాల నరసమ్మ, ఈసం అండాలు, యాదమ్మ, మంద పరశురాం, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## దళిత ఆత్మీయ సభను విజయవంతం చేయండి



*చండూరు,30జులై,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగే దళిత ఆత్మీయసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో దళిత బంధు ఇస్తామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కుతున్న కెసిఆర్‌ను గద్దె దింపాలన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎస్సీ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి రానున్న సాధారణ ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడిస్తామన్నారు. పార్టీలు మారితేనే దళిత బంధు ఇస్తామని మాయ మాటలు చెబుతున్నారని ఆరోపించారు. ఆగష్టు 6న జరిగే దళిత ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, మండల అధ్యక్షులు కురుపాటి గణేష్, మండల అధ్యక్షులు టి.వెంకన్న, చండూరు పట్టణ అధ్యక్షులు ఇరిగి శంకర్, ఇరిగి మల్లేష్, వర్కాల యాదయ్య, పెరిక అంజయ్య, జి.అశోక్, ఇరిగి శంకర్, మొండికత్తి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా ఉంటా



*త్రిపురారం,30జులై,ప్రభాతవార్త:*

తన స్వగ్రామం దుగ్గేపల్లి గ్రామంలో అణగారిన అభాగ్యులకు మానవతాదృక్పథంతో ఆపన్న హస్తం అందించి బాసటగా ఉంటానని సామాజిక కార్యకర్త మేకల వెంకట్ అన్నారు. ఆదివారం గ్రామానికి చెందిన కాడబోయిన ఉపేందర్ పిల్లల చదువునిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయంతోపాటు ,7కుటంబాలకు ఉచితంగా బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా తన తండ్రి మేకల శ్యాంసుందర్ గతంలో గ్రామానికి చేసిన సేవలు వారి గుండెల్లో నిలిచాయని, అదే స్ఫూర్తితో తాను ఈసేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## జహంగీర్ మృతి పట్ల సంతాపం



*నార్కట్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన చికెన్ జహంగీర్ అనారోగ్యంతో అకాల మరణం చెందగా నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్య ఆదివారం ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి వారికి తమ సంతాపాన్ని తెలిపి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి జహంగీర్ మృతి పట్ల సంతాపాన్ని తెలిపి వారికి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ఎంపీ సోయం బాబురావు దిష్టిబొమ్మ దగ్ధం



*హాలియా, ప్రభాతవార్త. జూన్ 30:*
లంబాడీలపై బీజేపీ పార్టీ ఎంపీ సోయం బాబురావు అనుచిత వాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఎస్టీ సెల్ నియోజకవర్గ కమిటీ అధ్వర్యంలో అదివారం హాలియాలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అద్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సపావత్ పాండునాయక్‌లు మాట్లాడుతూ సోయం బాబురావు మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు తరహా ఈరాష్ట్రంలో కూడా గిరిజనులపై దాడులు జరపాలనడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే బీజెకపీ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, పార్లమెంట్ సభ్యులుగా భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సోయం బాబురావు చేసిన అనుచతి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రంలో లంబాడీలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగ నాయకులు రమావత్ నాగేందర్‌నాయక్, జటావత్ సర్ధార్‌నాయక్, హరినాయక్, బాలునాయక్, సపావత్ బద్రినాయక్, వాంకుడోతు పాండునాయక్, రమావత్ సర్ధార్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూత



*హాలియా, ప్రభాతవార్త. జూలై 30:*
అర్ధికంగా వెనుకబడిన కుటుంబాలకు బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేయూతనందిస్తున్నారు. ఈసందర్భంగా అదివారం అనుముల మండలంలోని ముక్కమాల, అన్నారం, కొసలమర్రి గ్రామాల్లోని 9 మంది నిరుపేద కుటుంబాలకు 5వేల రూపాయల చొప్పున అర్ధిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అర్ధికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్ధులకు, గిరిజనులకు వికలాంగులకు, అనాధులకు వృద్దులకు, అసరగా ఉండేందుకు ఈసేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు గోనే నరేందర్‌రావు, సత్యనారాయణరెడ్డి, నడ్డి లింగయ్య, పమ్మి జనార్ధన్‌రెడ్డి, మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, లక్ష్మయ్య, నాగెండ్ల కృష్ణారెడ్డి, తిరుమలనాధ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, ప్రసాద్, నాగార్జునరెడ్డి, శివానందరెడ్డి, అనుముల కోటేష్, లింగస్వామి, ముస్తాఫా, గంగయ్య, సుదర్శన్‌రెడ్డి, నితిన్, పెద్దవూర యూత్ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు గాంధీ గ్లోబల్ అవార్డు ప్రధానం

*హాలియా, ప్రభాతవార్త. జూలై 30:*



గాంధీ గ్లోబల్ ప్యామిలీ, గాంధీ విజ్ఞాన్ ప్రతిస్తాన్ మరియు ట్రస్మా అధ్వర్యంలో 2022-23 విద్యా సంవత్సరానికి ఎస్ఎస్‌సీలో 10 జీపీఏ సాధించిన హాలియా అకాంక్ష హైస్కూల్ విద్యార్ధులు మునగాల అక్షయ, తీగల సహస్ర, గుర్రం జోత్స్న మరియు ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్‌లను నల్లగొండలోని నూకల చినవెంకట్‌రెడ్డి పంక్షన్ హాల్‌లో అదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించి వారికి అవార్డు ప్రధానం చేశారు. ఈసందర్భంగా కరస్పాడెంట్ మేడేపల్లి మోహన్‌రావు విద్యార్థులను, ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక సహాయం

**-బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి**



*పెద్దవూర, జూలై 30 ప్రభాతవార్త:*
నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని గర్నెకుంట, వెల్మగూడెం, బసిరెడ్డిపల్లి, పెద్దగూడెం, చిన్నగూడెం, శిరసనగండ్ల, తమ్మాడపల్లి, కొత్తలూరు, కుంకుడుచెట్టుతండా, బొనూతల, బెత్తలతండ, పూరబావితండా, నీమానాయక్‌తండా, చలకుర్తి, పొట్టేవానితండా, నాయనవానికుంట, నాయనవానికుంటతండా, తుంగతుర్తి, ముసలమ్మచెట్టు, లింగంపల్లి, తెప్పలమడుగు గ్రామాలల్లో నిరుపేద కుటుంబాలకు రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయం చేశారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి మరీ అందజేశారు. ఈ సందర భ్ంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్ధులకు, గిరిజనులకు, వికలాంగులకు, అనాథలకు, వృద్దులకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మున్ముందు కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, బాలవర్ధి రాజు, రావుల శ్రీను, నరాల కొండయ్య, మల్లారెడ్డి, రమావత్ చందునాయక్, శంకర్, వెంకటరెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, నెల్లికల్ సర్పంచ్ పమ్మిజనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు ప్రదీప్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, నాగరాజు, సక్రునాయక్, విక్రంరెడ్డి, జలీల్‌పాషా, శంకర్, యల్లయ్య, దానంజనేయులు, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు వెంకట్‌రెడ్డి, వినయ్, వెంకటయ్య, మాజీ ఎంపిటిసి శంకర్, పెద్దగూడెం గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు శరత్‌రెడ్డి, శివానందంరెడ్డి, ప్రసాద్, అనుముల కోటేష్, లింగస్వామి, నాగార్జునరెడ్డి, ముస్తాఫా, లక్కీపుడ్ కోర్ట్ భాస్కర్‌రెడ్డి, మట్టారెడ్డి, జయంత్‌రెడ్డి, గంగయ్య, సుదర్శన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



*పెద్దవూర, జూలై 30 ప్రభాతవార్త:*
గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నేటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెను ఉద్దేశించి జేఎసి పెద్దవూర మండలాధ్యక్షులు కూన్‌రెడ్డి మంగరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాసమస్యలు నెరవేరు ్చటకు వెనుకాడుతోందని మేము కోరిన కోర్కెలు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి కార్మికునికి ప్రమాద బీమా అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూర ప్రభాకర్, కృష్ణ, శ్రీనివాస్‌నాయక్, వేణు, వెంకటయ్య, శంకర్, లాలు, యేసు, రమణ, పాపమ్మ, గ్రామపంచాయతీ కారి ్మకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎన్‌టిఆర్ యువజన సంఘం సభ్యులు

*చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త*
పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని ఎన్‌టిఆర్ యూత్ సభ్యులు అన్నారు. చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో ఎన్‌టిఆర్ యూత్ సభ్యులు ఆదివారం గ్రామంలోని రామాలయం పరిసరాలను శుభ్రం చేసి కానుగ, ఉసిరి మొక్కలు నాటారు. గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దేవతల శివ, సామ నరేష్, బండ శివ, గుమ్మి మధు, మందుల రాము, దేవతల వంశీ, మన్నే శేఖర్, బండ సురేష్, తర్ర మహేష్, సింగిల్‌విండో డైరెక్టర్ గడకారి చంద్రయ్య పాల్గొన్నారు.




## కార్మికుల డిమాండ్‌లు పరిష్కరించాలి : దైద రవీందర్



*నకిరేకల్, జూలై 30 ప్రభాతవార్త :*
గ్రామపంచాయతి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ఇంటికి వెళ్ళి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా వారికి మద్దతు తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతి కార్మికుల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతి కార్మికులకు తన సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



*నకిరేకల్, జూలై 30 ప్రభాతవార్త :*
లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పిఎంజెఎఫ్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకల సందర్భంగా నకిరేకల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ సెంటీనియల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతి కార్మికులు 150మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వంటెపాక సోమేష్, డిస్టిక్ట్ చైర్‌పర్సన్ చంద్రశేఖర్ శెట్టి, కందాల వెంకట్‌రెడ్డి, బూత్కూరి వెంకట్‌రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

**వృద్ధాశ్రమంలో :** నకిరేకల్‌లోని తాటికల్ లయన్స్ వృద్ధాశ్రమంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురెడ్డి జన్మదినం



సందర్భంగా లయన్స్ క్లబ్ నకిరేకల్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో వృద్దులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం చైర్మన్ బొల్లం శోభా కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, సూర్యచంద్రరావు, వరకాంతం నారాయణరెడ్డి, కోటగిరి రమేష్, దైద రవీందర్, ఆడెపు కృష్ణమూర్తి, బ్రహ్మదేవర రమేష్, బెలిదె యాదయ్య, రాజశేఖర్, వేణుమాదవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

### పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



**నల్లగొండటౌన్ జూలై 30 ప్రభాతవార్త :** యాదవుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉన్నదని రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా యాదవసంఘం నూతన కమిటి సభ్యులు, అధ్యక్షులు మేకల యాదయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంత్రిశ్రీనివాస్‌యాదవ్‌ను వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించారు. నూతన కమిటి సభ్యులు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వాలు యాదవుల అభివృద్ధిని పట్టించుకోలేదని, కేవలం ఓటుబ్యాంక్ లాగానే చూశాయని విమర్శించారు. యాదవులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించింది ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. రైతులకు పంట పెట్టుబడి కోసం ఎకరానికి రూ.10వేలు ఆర్థిక సహాయం, 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన వర్గాల విద్యార్థులకోసం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచేసి ఉచితంగా విద్య, భోజనం, పుస్తకాలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పేదింటి ఆడపడుచుల పెండ్లికి కళ్యాణలక్ష్మి కింద రూ.1 లక్ష 116లు ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. మంత్రిని కలిసిన వారిలో గౌరవ అధ్యక్షులు అల్లి వేణుయాదవ్, ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన సైదులుయాదవ్, ఉపాధ్యక్షులు కడారి గోపి, సాంస్కృతిక విభాగం మహిళ అధ్యక్షురాలు మంజులతయాదవ్, యూత్ అధ్యక్షుడు దొంగరి శివకుమార్, సల్లా సైదులు, ఉద్యోగులసంఘ రాష్ట్ర అధ్యక్షులు గోపాలకృష్ణ తదితరులున్నారు.

**పాటల పోస్టర్ ఆవిష్కరణ...**

మంజుల యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన గురుకులం, ఇతర పాటలకు సంబంధించిన పోస్టర్‌లను మంత్రి శ్రీనివాస్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంజులయాదవ్‌ను మంత్రి అభినందించారు.

# సహకార కేంద్ర బ్యాంకుల ద్వారానే ఫోన్‌పే, గూగుల్‌పే, యుపిఐ సేవలు

### - లాంఛనంగా ప్రారంభించిన చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి



**నల్లగొండటౌన్ జూలై 30 ప్రభాతవార్త :** జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా యుపిఐ సేవలు (ఫోన్‌పే, గూగుల్‌పే, పేటియం) ఆన్‌లైన్ ట్రాన్సెస్ కార్య క్రమాలు నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర టెసా ౖబ్ వైస్ చైర్మన్, ఎన్‌డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో యుపిఐ సేవా కార్య క్రమాలను పాలకవర్గం, వివిధ బ్రాంచ్ మేనేజర్లతో లాంఛనంగా ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 31 బ్రాంచ్‌లలో 2లక్షల 76వేల మంది ఖాతాదారులున్నారని, అందులో 1లక్ష 60వేల మంది ఖాతాలు కొనసాగుతున్నాయని తెలిపారు. బ్రాంచ్ మేనేజర్లు ఖాతాదారులకు యుపిఐ సేవలపై అవగాహన కల్పించి ఆన్‌లైన్ కార్యక్రమాలు ఉపయోగించే విధ ంగా దోహదపడాలన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు సేవింగ్ అకౌంట్స్, కరెంట్ అకౌంట్స్ ఖాతాలు తెరిచే విధంగా బ్యాంక్ సిబ్బంది అవగాహన కలి ్పంచి నూతన అకౌంట్లు తీయాలని పేర్కొన్నారు. ఖాతాదారులు సంబంధిత బ్రాంచ్‌లకు వెళ్లి రిక్వెస్ ్ట లెటర్‌ద్వారా యుపిఐ సేవలు సద్వినియోగం చేసుకోవాలనా ్నరు. గతంలో 9వందల కోట్లతో ఉన్న బ్రాంచీలు నేడు పాలకవర్గం, సిబ్బంది కృషితో 2వేల 300 కోట్ల వరకు పురోభివృద్ధి చెందాయన్నారు. బ్యాంక్ ఎన్‌పిఏ 203 ప్రకారం ముందుకు పోతుందని తెలిపారు.

# హోంగార్డుల ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలని

### మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి వినతపత్రం అందజేసిన జిల్లా హోంగార్డులు



**సూర్యాపేట, జనవరి 30,ప్రభాతవార్త:** రెగ్యులర్ ఉద్యోగులకు సమానంగా సేవలు అందిస్తున్న పోలీస్ హోం గార్డులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తామని తెలంగాణ జాతిపిత గౌరవనీయులు ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చిన నేపథ్యంలో టెక్నికల్ సమస్యలతో తమ సమస్య పరిష్కారం కాకుండా కాలయాపన జరుగుతున్న కారణంగా సదరు విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారమైయ్యేలా చొరవ తీసుకోవాలని విన్నవిస్తూ మంత్రి జగదీష్ రెడ్డిని ఉమ్మడి నల్లగొండ జిల్లా హోంగార్డులు కలిసి విజ్ఞప్తి చేశారు. హోం గార్డ్ ల విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారం లభించేలా కృషి చేస్తా అని తెలిపారు. ఈకార్యక్రమంలో లింగా నాయక్, మల్లా రెడ్డి, యాదగిరి, రఘు, నాగరాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# చెస్ తో ఏకాగ్రత పెరుగుతుంది

### క్రీడలను ప్రోత్సహిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట, జనవరి 30,ప్రభాతవార్త**

క్రీడలను విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ప్రోత్సహించడం అభినందనీయమని, ఇటీవల పట్టణంలో నిర్వహించిన జిజెఆర్ కప్ క్రీడా పోటీలు పండగ వాతావరణంను తలపించాయని, క్రమం తప్పకుండా చెస్ సాధన చేస్తే మేధాశక్తి పెంపొందడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ మర్చంట్స్ అసోసియేషన్ భవన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే చెస్ క్రీడను అలవాటు చేసుకోవడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడు తుందన్నారు. ఏ ఆటలోనైనా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. అండర్ - 11 గర్ల్స్ విభాగంలో కె.చిద్విలాషిని, సిహెచ్.తపస్విని, అండర్ - 19 గర్ల్స్ విభాగంలో సిహెచ్.దివ్య భవాని, ఎస్.వర్షిని ఎంపికైనట్లు చెప్పారు. అండర్ - 11 బాయ్స్ విభాగంలో ఎండీ.అబీద్, వై.రక్షిత చారి, జి.కృష్ణ సుహాస్, ఎండి ఈజ్ అహ్మద్, అండర్ - 19 బాయ్స్ విభాగంలో ఆర్.కార్తీక్, ఎం.దీక్షిత్, పి.జయకృష్ణ, షేక్ రిజ్వాన్ ఎంపికైనట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో అండర్ -19 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 9 నుంచి 13 వరకు హైదరాబాదులో జరిగే పోటీలలో, అండర్ -11 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్, సతీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్, సంయుక్త కార్యదర్శి లింగారెడ్డి, కోశాధికారి మురళీ , ఈసీ మెంబర్స్ వరప్రసాద్, జానయ్య, కుక్కడపు సాలయ్య, కళ్యాణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కో.ఆపరేటివ్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి

### -బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం



**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 47వ సర్వసభ్య సమావేశం స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో శనివారం బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ .. మార్చి 31.2023 నాటికి వాటా ధనం రూ.5.94కోట్లు కలవని, డిపాజిట్లు రూ.172.09 కోట్లు కలవని మంజూరు చేసిన అప్పులు రూ.109.71 కోట్లు అని తెలియజేశారు. బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్ స్థాపించిన ప్రథమ సంవత్సరం నుండి ఇప్పటి వరకు బ్యాంకు సాధించిన ప్రగతిని క్లుప్తంగా వివరించారు. గత 18 సంవత్సరాల నుండి బ్యాంకు యొక్క నెట్ ఎన్‌పీఏ 0 శాతం కలదని, బ్యాంకు 2022 -2023 ఆర్థిక సంవత్సరానికి రూ.317.13 లక్షల లాభం అర్జించిందని, వాటాదారులకు 16 శాతం డివిడెంట్ చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. బ్యాంకు అందిస్తున్న ఏటీఎం, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్‌లతో పాటు బ్యాంకు అందిస్తున్న పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, జీజేపీఏ, శ్రీరామ్‌లైఫ్ ఇన్సూరెన్స్‌లను ఖాతాదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. అతి త్వరలో ఎల్.బీ.నగర్, హయత్ నగర్‌లో బ్యాంకు నూతన శాఖలను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూరెపల్లి రమేష్, సీతదామోదర్, బోగ విజయ్‌కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ మెంబర్ నూతలపాటి క్రిష్ణకిషోర్, బ్యాంకు మాజీ చైర్మన్‌లు కర్నాటి పాండు, చిట్టిపోలు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ సహకార శాఖ సీనియర్ ఇన్స్‌పెక్టర్‌లు ఈ.ఎల్లారెడ్డి, తడక రమేష్, సిద్దగోని రంగయ్యగౌడ్, కర్నాటి రవీందర్, గుండ మధు, వాత్క లింగస్వామి, బోగ సిద్ధిరాములు, కొండ శంకరయ్య, కుడికాల బాలనర్సింహా, సీత శ్రీరాములు, తిరందాసు ధనుంజయ్య, బ్యాంకు వివిధ శాఖల మేనేజర్‌లు, సిబ్బంది ఖాతాదారులు, వాటాదారులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి జూలై 30 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పైళ్ళ, కుంభంల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు



**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** భూధాన్‌పోచంపల్లి మండల ప్రజలు స్థానిక శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం భారీగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. దేశముఖి గ్రామంలోకి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ దుర్గం మాధురిమచ్చిందర్‌యాదవ్, కో.ఆప్షన్ సభ్యులు నూకల అశోక్‌యాదవ్, దుర్గం దేవేందర్‌యాదవ్, వార్డుమెంబర్‌లు తోటకూరి మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ కనమోని శంకర్‌యాదవ్‌లతో పాటు మచ్చేందర్‌రెడ్డి, చిల్లర శంకర్‌యాదవ్, తోటకూర సాయి, తోటకూరి మధు, కన్నమోని మహేష్, ఎస్.సంపత్‌గౌడ్, మధు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సుమారు 100 మంది, కప్రాయిపల్లి గ్రామం నుండి యాదవసంఘం సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్, ముఖ్యనాయకులు 100 మంది కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పైళ్ళ శేఖర్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారు మాట్లాడుతూ .. సీఎం కేసీఆర్ పథకాలకు, తెలంగాణ రాష్ట్రంలో జరిగే అభివృద్ధి, భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాలనలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై హైద్రాబాద్‌లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో పైళ్ళ శేఖర్‌రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరుతున్నామన్నారు.



# కళ్యాణలక్ష్మి పథకం పేదలకు వరం



**దేవరకొండ,30జులై,ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి పథకం పేదలకు ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదావారం చందంపేట మండలానికి చెందిన 61మందికి రూ.35లక్షలు కళ్యాణలక్ష్మి ,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరు అయిన చెక్కులను,చీరలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఆడపిల్లల పెళ్ళిలకు ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టార న్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి నేనావత్ బుజ్జిలచ్చిరాం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, గోసుల అనంతగిరి,కేతావత్ లక్ష్మణ్ నాయక్, పల్స వెంకటయ్య, జర్పుల లోక్యనాయక్, రమావత్ మోహన్ కృష్ణ, బైరెడ్డి కొండల్ రెడ్డి, దూడ బావోజి,బోదికూర మహాలక్ష్మయ్య, ముత్యాల రవి, బొడ్డుపల్లి కృష్ణ, వంకునవత్ రవి నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కెసిఆర్ కుట్ర

...డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**దేవరకొండ,30జులై,ప్రభాతవార్త:** తెలంగానలో బహుజన ఉధ్యమాన్ని నీరుగార్చేందుకు కల్వకుంట్ల కుటంబం ఉత్తర భారత దేశంనుండి రాజకీయ చెంచాలను రాష్ట్రానికి అరువు తెచ్చుకుంటున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటుగా స్పందించారు. దేవరకొండలో ఆదివారం జరిగిన మహిళారాజకీయ చైతన్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రగతి భవన్‌ను బహుజనుల పరం చేయడమే తమ పార్టీ ఏకైక లక్ష్యమని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 29 రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు.మహిళలపై అత్యాచారాలు ,హత్యలు జరగుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్షాల గొంతు నొక్కడం, ప్రతి పక్షపార్టీలలో చీలికలు తేవడంకోసం అహర్నిశలు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ప్రజాధనంతో ముఖ్య మంత్రి కెసిఆన్ ఫాంహౌజ్‌కు అద్దాలలాంటి తారురోడ్డు వేసుకుంటూ,ప్రజల కష్టాలను విస్మరించారని మండిపడ్డారు.ఎన్నికల్లో హామీలు గుప్పించి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కారని ,ఇలాంటి పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.బిఎస్‌పి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు భూములు పంచుతామని,బెల్టుషాపులు పూర్తిగా రద్దు చేస్తామని అన్నారు. బిఎస్పీ దేవరకొండ కన్వీనర్ సహాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శీలం అనితారెడ్డి, అధికార ప్రతినిధి అరుణ క్వీన్, రాష్ట్ర మహిళా కన్వీనర్ నిర్మల ,దక్షిణ తెలంగాణ మహిళా కన్వీనర్ శైలజ, కవిత, ఎలిజబెత్, కవిత,లలిత, విజయ, తదితరులు ఉన్నారు.

# ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి పదవికి రాజీనామాకు రంగం సిద్ధం...??



**మర్రిగూడ, జూలై 30 ప్రభాతవార్త**

ఇటీవల మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై మండల పరిధిలోని పలు గ్రామాల ఎంపిటిసిలు అవిశ్వాసం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణతో పాటు ఖుదాభక్షుపల్లి, దామెరభీమనపల్లి, శివన్నగూడ, లెంకలపల్లి, మర్రిగూడ, అంతంపేట, రామిరెడ్డిపల్లి గ్రామాల ఎంపిటిసిలు కలిసి ఇటీవల క్యాంపు నిర్వహిస్తున్నారు. ఎవరి క్యాంపులు వారు నిర్వహిస్తుండగా ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి ఆగస్టు 4వ తేదీన పదవికి రాజీనామా చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే తాను గత నాలుగు సంవత్సరాల కాలంలో ఎలాంటి ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని, నైతిక విలువలు లేని కొందరు రాజకీయ నాయకులతో తాను ఈ పదవిలో ఇమడలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో గతంలో ఇలాంటి దుష్పరిణామాలను చవి చూడలేదని ఎంపిపి ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఆగస్టు 5న దేవరకొండ ఆర్డీవో ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి ఒక రోజు ముందుగానే 4న విలేకరుల సమావేశంలో తాను రాజీనామా విషయాన్ని వెల్లడిస్తున్నట్లు సమగ్ర సమాచారం.

# సూర్యాపేట నూతన ఆర్ డి ఓ గా కే. వీరబ్రహ్మ చారి



**సూర్యాపేట, జనవరి 30,ప్రభాతవార్త:** సూర్యాపేట నూతన ఆర్ డి ఓ గా నియమితులైన కే. వీరబ్రహ్మ చారి ఆదివారం సూర్యపేట లో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బిఎస్పీ గ్రామశాఖ అధ్య క్షులు మునుగోటి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూనె లింగయ్య, ఇటుకల రమేష్‌చారి, బెల్లపు అశోక్, బెల్లపు కిరణ్, ఎండి మోసీన్, పల్లపు స్వామి, రూపని మురళితో పాటు పలువురు నార్కెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లింగయ్య మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్టంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనే గట్టి సంకల్పంతో సీఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్టం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ ం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడి కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నర్రా శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు మేడి రాజు, నర్ర భిక్షంరెడ్డి, నర్ర వెంకటరెడ్డి, దూదిగామ సతీష్, జాల ప్రకాష్, నందిపాటి హరీష్, అరుణ్, సిరపంగి మధు, మేడి శివప్రసాద్, మేడి హరికృష్ణ, నందిపాటి శంకర్, సిరపంగి హరికృష్ణ, అంజనపల్లి శివసాయి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళని మర్యాదపూర్వకంగా కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్

**వలిగొండ, ప్రభాతవార్త :** వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నియమింపబడ్డ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని క్యాంపు కార్యాలయలంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌ను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వలిగొండ మార్కెట్ అభివృద్ధి ఎమ్మెల్యేగా తన వంతు సహాయం ఎల్లవేళలా మీకు ఉంటుందని, వారికి హామీ ఇచ్చారు. పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, కీసర సత్తిరెడ్డి, మల్లం శ్రీనివాస్, చిట్టడి జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు గూడూరు శివశాంతిరెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాంరెడ్డి అశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

**మిర్యాలగూడ రూరల్, జూలై 30 ప్రభాతవార్త**

గట్టికొప్పుల రాంరెడ్డి అశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగాడ్డి అన్నారు. అదివారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో రాంరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా అయన విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాంరెడ్డి పేదల కోసం పలు పోరాటాలు చేశారని, 30 ఏళ్ళ పాటు సర్పంచ్‌గా, సిపిఎం డివిజన్, రైతు సంఘం జిల్లా నాయకుడుగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రవినాయక్,



మల్లు గౌతమ్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, ఉపసర్పంచ్ సైదమ్మ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్టీసిని బలోపేతం చేయాలి: జిల్లా కార్యదర్శి సత్యం

**మిర్యాలగూడ క్రైం, జూలై 30 ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్టీసి పట్ల అనుసరిస్తున్న నిర్ణయాల పట్ల అర్టీసి మనగడ ప్రమాదకరంగా మారుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. అదివారం పట్టణంలోని అర్టీసి కార్మికుల స్థితిగతులపై దశాబ్ధి ఉత్సవ రౌండ్‌టేబుల్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ లాభ నష్టాలతో సంబధం లేకుండా అర్టీసిని బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర అవిర్భావంలో అర్టీసి కార్మికుల పోరాట ముఖ్య భూమిక పోషించిందని, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం చేస్తున్న భాగంగానే తెలంగాణ ప్రభుత్వం అర్టీసి బలోపేతం పట్ల నిర్లక్ష్యం చేస్తుందని అరోపించారు. అర్టీసి కార్మికుల పేస్కేల్ సహా ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్టీసిని అన్ని గ్రామాలకు విస్తరింప చేయాలని, అర్టీసిలో ప్రైవేట్ రంగాన్ని



ప్రోత్సాహించొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో అర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కెవిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి సయీద్, లింగానాయక్, గోపి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జావిద్, భరత్, కిరణ్, వెంకన్న, సామేలు, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ద్రోహులు వెళ్లినంత మాత్రాన జరిగిన నష్టమేమీ లేదు

**భువనగిరి ప్రభాతవార్త:**

ఎటువంటి గుర్తింపు లేనివారు, వార్డు మెంబర్‌కు కూడా గెలిచిన చిరత్ర లేని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో చేరి, పార్టీని ఉపయోగించుకుని పదవులు పొంది స్వలాభం కోసం వెన్నుపోటు పొడిచిన కార్యకర్తలను నట్టేట ముంచిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి లాంటి వ్యక్తులకు ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కానంరగెస్ పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశం అధ్యక్షతన స్థానిక ఏఎమ్మార్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఇటీవల పార్టీలో జరిగిన పరిణామాలపై నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. పార్టీలు మారే నాయకులను గెలిపించిన పార్టీలో ఉంటారని నమ్మకం కూడా ఉండేది కాదని, వెన్నుపోటు దారులు పోయినంత మాత్రాన పార్టీకి జరిగే నష్టం ఏమీ లేదని, కలిసికట్టుగా ఉండి కార్యకర్తలకు, అభిమానులకు భరోసా కల్పించి పార్టీని కాపాడుకుందాం అని కాంగ్రెస్ నాయులు అభిప్రాయపడ్డారు. పార్టీలో జరిగిన పరిణామాలు పార్టీ భవిష్యత్తు కార్యాచరణ కార్యకర్తలకు భరోసా మొదలగు విషయాలపై సమావేశంలో చర్చించారు. పట్టణంలో పార్టీ అభివృద్ధికి పట్టణ అధ్యక్షునిగా కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కూర వెంకటేశం అన్నారు. ఈ



కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ కౌన్సిలర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దొనకొండ రాములు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుక్కదువు సోమయ్య, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.తహేర్, సేవాదళ్ చైర్మన్ పిట్టల బాలరాజు, మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ రషీద్, ఎండి.ఎజాజ్, భువనగిరి వెంకటరమణ, తాడూరి నరసింహ, గుర్రం శ్రీనివాస్, హారున్ ప్రదీప్, సయ్యద్ ముల్తానిషా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ అభిమాని, అడ్వకేట్ నిసంగి విద్యాసాగర్, పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోకల యాదగిరి, గోనూరు గోపి, తొర్రి సురేస్, శ్రీధర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాజ్‌వే నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎంపీ కోమటిరెడ్డి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

పలు అభివృద్ధి పనుల నిమ్తిం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు ఆత్మకూరు మండలం మొరిపిరాల, కొరటికల్ గ్రామాల మధ్య గతంలో నిర్మించిన కాజ్ వేలు రెండు, మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడం జరిగిందని, అలాగే రాయిగిరి మోత్కూరు రోడ్డు విస్తరణలో జరుగుతున్న నత్తనడక పనులు, కాటేపల్లి వద్ద నిలిచిపోయిన కాజ్ వే బ్రిడ్జి నిర్మాణం నుల వలన వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. దానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపిన దూదిమెట్ల బాలరాజు యాదవ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల సంక్షేమ సంఘం చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, ప్రముఖ గాయకుడు ఎండి.జహంగీర్, పాండు, పంచాయతీ సిబ్బంది యూనియన్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, కార్యదర్శి శ్రీశైలం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# వైభవంగా శీతల పండుగ

**మిర్యాలగూడ రూరల్, జూలై 30 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతుతండాలో అదివారం శీతల పండుగను వైభవంగా జరుపుకున్నారు. మహిళలు శీతల దేవతలైన 7గురు దేవతలను ప్రత్యేకంగా తయారు చేసి నైవేద్యం సమర్పించారు. వర్షం భాగ కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని దేవతలను వేడుకున్నారు. పురాతన కాలం నుండి వస్తున్న అచారం ప్రకారం వ్యవసాయ పనుల కంటే ముందు పండుగను జరుపుకొని అనందించారు. ఈ సందర్భంగా మహిళలు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ అనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ గర్జన సభను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ రూరల్, జూలై 30 ప్రభాతవార్త**



అగస్టు 8న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న గర్జన సభను విజయవంతం చేయాలని కేతపల్లి మాజీ జడ్‌పిటిసి జటంగి వెంకటనర్సయ్యయాదవ్ కోరారు. అదివారం మిర్యాలగూడ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో యాదవ గర్జన పోస్టర్‌ను యాదవ సంఘం బాధ్యులు ఎర్రయ్యయాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుడిపాటి కోటయ్యయాదవ్, చిమట శ్రీనివాస్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లు అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని గర్జన సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చింతలచెర్వు లింగయ్య, నాగేశ్వర్‌రావు, రవి, బచ్చనబోయిన మహేష్‌యాదవ్, శ్రీనివాస్, జానయ్య, మురళీ, జనార్ధన్, ఉరిబండి శ్రీనివాస్, వెంకట్, జ్వాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి భవన్ కు స్థలం ఖరారు.

**సూర్యాపేట, జనవరి 30,ప్రభాతవార్త:**

సూర్యాపేట లోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు ప్రతిభ పురస్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, చదువు లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు పురస్కారాలు అందజేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు. అదేవిధంగా త్వరలో పద్మశాలి భవన్ కు స్థలం ఖరారు చేస్తానన్నారువివిధ రంగాల్లో ప్రతిభను చాటుతున్న పద్మశాలి ప్రతిభావంతులను సన్మానించిన మంత్రి జగదీష్ రెడ్డి గారు.కార్యక్రమం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాళ్ళ అన్నపూర్ణ గారు, బీఆర్ యస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ గారు, గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ గారు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ గారు, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, పెండెం చంద్రశేఖర్, వార్డు కౌన్సిలర్ గండూరి కృపాకర్ పావని, పెండెం వెంకటేశ్వర్లు, పెండెం పాండు, చక్ర హరి నాగరాజు గారు, మోత్కూరి సందీప్ గారు, రాచకొండ కృష్ణ గారు, గుడిసె శేఖర్ గారు తదితరులు హాజరైయ్యారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

పెన్‌పహాడ్, జూలై 30 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో ఇటీవల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముఖంపై మసి పూసి అవమానపర్చిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని గ్రామంలో ఆదివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇకపై ఎక్కడ అంబేద్కర్ విగ్రహాలను అవమానపర్చినా, హేళన చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇక ముందు ఎక్కడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాలని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో అంబేద్కర్ ముఖంపై మసి పూసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ లేకపోతే ఇలాంటి నిరసన కార్యక్రమాలను ముందుందు మరెన్నో చేపడతామని దోషులను పట్టుకుని శిక్షించే వరకు నిరంతరంగా ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జై భీం సేన రాష్ట్ర అధ్యక్షుడు యర్రమల్ల రాములు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అశోక రవి, ప్రధాన కార్యదర్శి కట్ల



మురళి, మండల మహానాడు అధ్యక్షుడు తుమ్మకొమ్మ విజయ్, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు జంగం కరుణాకర్, కంచి విజయ్, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు చెవుల నాగరాజు, మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు కంచి సరిత, నాయకులు రామినేని కృష్ణయ్య, టిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుట్టల శ్రావణ్‌కుమార్, హిమకర్, నగేష్, గంగారావు సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జల్మాలకుంట తండ బిఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్, జూలై 30 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని జల్మాలకుంట త ండా గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ బూత్ కమిటీలను గ్రామశాఖ అధ్యక్షుడు దారావత్ భిక్షం అధ్యక్షతన ఎన్నికల పరిశీలకులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్, మండల నాయకులు ధీరావత్ నాగేందర్‌నాయక్ మాట్లాడుతూ 120 ఓటర్లకు ఒకరిని ఇంచార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ బూత్ కమిటీల ద్వారా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులుగా నునావత్ రాంబాబు, లావూరి రాంబాబు, నునావత్ వెంకన్న, దారావత్ అఖిల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ రేచల్ నాగేందర్, ఉపసర్పంచ్ నూనావత్



రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ దరావత్ దేవులా నాయక్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు నూనావత్ బోడు నాయక్, ధరావత్ గిరిబాబు, ధరావత్ లక్ష్మణ్, నూనావత్ లాలు, లావూరి హాము, గ్రామ పెద్దలు నూనావత్ భిక్షం, రావూరి రాంబాబు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మోతె, జూలై 30, (ప్రభాతవార్త):

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్కాయలగూడెం గ్రామ సర్పంచ్ నూకల యుగంధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కర్కాయలగూడెం గ్రామంలో వివిధ వార్డులో పర్యటించి డ్రైడేను నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడేవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలతో ఉన్న వారికి క్రమం తప్పకుండా ఇచ్చిన మందులు వేసుకోవాలని సూచనలు చేసి, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని వీధులలో నిలిచి ఉన్న నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వలన దోమల వృద్ధి చెంది జ్వరాలు వస్తాయన్నారు. వంట పాత్రలు ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, సీసాలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలలో ఉంచుకోకూడదని, గ్రామ పంచాయితీ చెత్త వాహనం వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం పద్మ, హెల్త్ అసిస్టెంట్ సైదులు, ఆశ వర్కర్ అంజమ్మ, వార్డు మెంబర్ బయన్న తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మోతె, జూలై 30, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. తన మొండి వైఖరి విడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరపాలని, పంచాయితీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం అని గ్రామపంచాయితీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దనియాకుల శ్రీనివాస్ సీఐటీయు జిల్లా అధ్యక్షులు రాంబాబు అన్నారు. వారు మాట్లాడుతూ గత 25 రోజులుగా సమ్మెతో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత అస్తవ్యస్తంగా తయారైందని, సఫాయి కార్మికులే నిజమైన దేవుళ్లు అని దండం పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, జీవో నెంబర్ 60 రూ.15,600 సిపాయిలకు, కారోబార్, బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు, ఎలక్ట్రీషన్‌లకు 19500 రూపాయలు వేతనం ఇవ్వాలనే వారి న్యాయమైన డిమాండ్‌ను వెంటనే ప్రభుత్వ పరిష్కరించాలని, పని భద్రతను హరించే మల్టీపర్పస్ విధానాన్ని జీవో నెంబర్ 51ను సవరించాలని, కార్మికులందరికీ ప్రమాద భీమా 10 లక్షలు సాధారణ భీమా ఐదు లక్షలు పోస్ట్ ఆఫీస్‌లో కట్టాలని, పీఎఫ్, ఈఎస్ఐ , చట్టాలను వర్తింపజేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా కష్ట సమయంలో ఈ కార్మికులు ముందు వరుసలో ఉండి పనిచేసిన విషయం ఎవరూ మర్చిపోలేనిది. ప్రజా ఉద్యమాల పట్ల ప్రభుత్వ తేలిక భావాన్ని విడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరిపి, వారి డిమాండ్స్ ఆమోదించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, ఉపాధ్యక్షులు పరుశరాములు, తిరపయ్య, అకుల్ లక్ష్మీనారాయణ, నాగరాజు, గ్రామపంచాయితీ కార్మికులుపాల్గొన్నారు.

## ఆలేరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుర్రాల రమేష్, అంకిరెడ్డి కృష్ణ

ఆలేరు, జూలై 30, (ప్రభాతవార్త):

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషన్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర మెప ఆలేరు మండలం అధ్యక్షులుగా గుర్రాల రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా అంకిరెడ్డి కృష్ణ ముదిరాజ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నియామకాన్ని మెపా జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్‌ముదిరాజ్‌లు అధ్యక్షతన ఎన్నికయ్యారు అని చెప్పారు. అనంతరం నియామకపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లలో హైస్కూల్ స్థాయిలో 90 శాతం మంది చదువు మానేస్తున్నారని, ఉన్నత విద్యలో రాణించేందుకు ఈ తరం పిల్లలను ఇప్పటికే ఉన్నత విద్యలో ఉద్యోగాల్లో ఉన్న వారి ప్రోత్సహించాలని కోరారు.

# సూర్యాపేట వార్త

## విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

పెన్‌పహాడ్, జూలై 30 (ప్రభాతవార్త)

మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గుండపునేని మీనయ్య(మీనారావు) అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతి పట్ల తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంతాపం తెలిపి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో రంగినేని లక్ష్మీకాంతరావు, శ్యాంసుందర్‌రెడ్డి, సోమయ్య, రామ్‌రెడ్డి, యోగానందచారి, సత్యనారాయణ, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్, జూలై 30 (ప్రభాతవార్త)

తమ సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆ సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమను వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 19500 అందించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈఎఫ్, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు మట్టమ్మ, ముత్తయ్య, సైదులు, నరేష్, దూదియా, శ్రీనివాస్, భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

## చీదెళ్ల బిఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్, జూలై 30 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 120 ఓటర్లకు ఒకరిని ఇంచార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ బూత్ కమిటీల ద్వారా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపిటిసి జూలకంటి వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, ఆవుల అంజయ్యయాదవ్, యలమంచయ్యగౌడ్, కీర్తి వెంకటరావు, కొండమీది వెంకన్న, సొంటి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి: ఎస్ఐ వెంకటశ్రీను



ఆలేరు, జూలై 30, (ప్రభాతవార్త):

సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను అన్నారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు నాయకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కొంతమంది ఉద్యోగాలు ఇప్పిస్తామని నీకు డ్రా వేస్తే వెల్లిన వాళ్ల డబ్బులు వస్తాయని ప్రభావితులకు గురి చేస్తూ మీ అకౌంట్ నెంబర్ పొందుతారని, ఫోన్లు మెసేజ్‌లు వచ్చినయెడల స్థానిక పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు. పిల్లలు పెద్దలు చెరువుల దగ్గర చాపలు పట్టేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్, సైదులు, నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరుకొప్పుల క్రిష్ణయ్య, వల్లపు ఉప్పలయ్య, శ్రీధర్, గాజుల వెంకటేష్, పిల్లలమరి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నర్సిరెడ్డి హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలి



వలిగొండ, ప్రభాతవార్త :

సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కొల్లు నర్సిరెడ్డి అంతిమయాత్ర ఆదివారం మండలంలోని చిత్తాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ అంతిమయాత్రలో దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ .. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐకి నర్సిరెడ్డి మరణం తీరని లోటని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్‌తో కలిసి భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ .. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వలిగొండ మండలం చిత్తాపురం గ్రామ శాఖ మాజీ కార్యదర్శి మండల్ కౌన్సిల్ సభ్యులు కొల్లు నర్సిరెడ్డి గ్రామానికి సీనియర్ నాయకులని, కొల్లోది చంద్రమౌళి, గంగుల కృష్ణారెడ్డి వారసత్వాన్నిఇ పునికి పుచ్చుకొని నాటి నుండి నేటి వరకు దాదాపు 40 సంవత్సరాలు వరకు కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారని, పేద ప్రజల కోసం రైతు, కూలీల కోసం పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కావాలని ఎన్నో పోరాటాలు చేశారని, నిరుపేదల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేసి స్థలాలు ఇవ్వడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ పిలుపులు అమలు చేస్తూ తుది శ్వాస విడిచేవరకు కమ్యూనిస్టు పార్టీలో ఉన్నారని, పార్టీ నిర్మాణంలో గోపరాజుపల్లి, చిత్తాపురం, ముద్దాపురం గ్రామాలలో పార్టీ నిర్మాణం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు. వారి ఆశయ సాధన కోసం గ్రామ యువత, వారి కుటుంబసభ్యులు కృషి చేయాలని కోరారు. ఆయన మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ అంతిమయాత్రిలో సీపీఐ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, ఎలగందుల అంజయ్య, సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, సలిగంజి వీరస్వామి, అన్నేపు వెంకటేష్, బొడిగే సుదర్శన్, ఎల్లంకి మహేష్, చేకూరి పాపయ్య, గాజుల యాదగిరి, కట్ల యాదగిరి, యాస జనార్ధన్‌రెడ్డి, నార్కట్‌పల్లి మచ్చగిరి, భీమగాని శ్రీను, భీమగాని యాదగిరి, కోయకూర రాంమలు, బత్తుల భిక్షపతి, ఎర్ర కిరణ్, రాచమల్ల శంకరయ్య, సలిగంజి కృష్ణకాంత్, మంద నరసింహా, గ్రామప్రజలు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంభం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు



వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని ఆరూర్, నరసాయగూడెంకు చెందిన మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరతున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, బొల్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, పసల జ్యోతి, విజయానంద్, బండారు నరసింహారెడ్డి, ఆవుల స్వామి, ఆవుల సత్యనారాయణ, చంద్రయ్య, చమ్మయ్య, అంజయ్య, బాలరాజు, ఇన్నయ్య, ఇన్సెంట్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలిత రాష్ట్రా లలో మహిళలకు రక్షణ లేదు

### -మణిపూర్ అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి



భువనగిరి ప్రభాతవార్త:

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మహిళల మీద దాడిని చూస్తుంటే దేశంలో మహిళలకు రక్షణ లేదని, కేంద్ర ప్రభుత్వం మణిపూర్ అల్లర్లపై నోరు విప్పి సమాధానం చెప్పాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, పిడబ్ల్యూఓ జిల్లా కార్యదర్శి ఆర్ సీతా, వైఎస్ఆర్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ణం పద్మ డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్లపై స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు వక్తలుగా మాట్లాడుతూ.. సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగినటువంటి సంఘటన మణిపూర్ రాష్ట్రానికే కాకుండా భారతదేశంలో ఉన్న మహిళా సమాజం మొత్తం కించపరచబడిందని, అక్కడ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కనీసం స్పందన లేకుండా, దేశ ప్రధాని మణిపూర్‌లో జరిగిన సంఘటనపై మాట్లాడకుండా మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో అత్యధికంగా మహిళల మీద దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు, హత్యలు అధికంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 4న జరిగే మణిపూర్ సంఘటనపై భారీ ర్యాలీని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితో పాటు డిటిఎఫ్ నాయకులు డి.బాల నరసయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఎన్‌పిఆర్‌డి జిల్లా కన్వీనర్ కే.లలిత, సిపిఐ మహిళా సమైక్య అధ్యక్షురాలు ఏ.పుష్ప, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు ఎండి అత్తర్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, జి.శ్రీనివాసచార్యులు, పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, రాంబాయి, బండారు రవివర్ధన్, గోవింద్, నాగమణి, అమీద్, గడ్డం వెంకటేష్, ముత్యాలు, వివేకానంద, మాధవి పాల్గొన్నారు.

# ఆపదలో అండగా బీర్ల ఫౌండేషన్



తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలోని మంచి రోని మామిళ్లు, దెయ్యం బండ తండ, గోపాల్ పురం, గోగుల గుట్ట తండా, పెద్ద తండా గ్రామాల్లో ఇటీవల వివిధ ప్రమాదాల్లో గాయపడిన 11 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలు చొప్పున బీర్ల ఫౌండేషన్ ద్వారా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఇలాంటి ఆపద వచ్చిన నేనున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోనాపూర్ ఉపసర్పంచ్ చాడ భాస్కర్‌రెడ్డి, యాదగిరిగుట్ట సీనియర్ నాయకులు భరత్ గౌడ్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనవత్ మోహన్‌బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్యా రాజారామ్ నాయక్, బొత రాములు, సర్పంచులు బిచ్చు నాయక్, బాబు నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలు యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నిఖిల్ గౌడ్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్, సుదర్శన్, దారావత్ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు రమేష్, మహేందర్, నవీన్, విజయ్, తిరుపతి, వెంకటేష్, దేవేందర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

వలిగొండ, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 -1998వ సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్‌హాలులో ఆత్మీయ సమ్మేళణం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుని ఎవరికి ఏ ఆపద వచ్చినా క్లాస్మేట్స్ ఉన్నామని, అందరిని ఆదుకోవాలని అనుకున్నారు. అనంతరం విద్య నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల వెంకటేష్, బత్తిని వెంకటేష్, కౌడె ముత్యాలు, పబ్బు సుధాకర్, వంగాల వెంకన్న, పొలేపాక జానకి రాములు, నానచర్ల రమేష్, కనకాల శ్రీను, పల్లెర్ల సుధాకర్, కవిత, విజయ, పావని, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుకట్టను ధ్వంసం చేయడం హేయమైన చర్య

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని కోరటికల్ గ్రామంలో నల్లచెరువు కట్టను యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీ సర్పంచ్ తన అధికార మదంతో చెరువు కట్టను ధ్వంసం చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ తక్షణమే స్పందించి సర్పంచ్‌పై తగు చర్యలు తీసుకుని మత్స్యకార్మిక సంఘాలకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరటికల్ గ్రామ ముదిరాజ్ సంఘం మత్స్యకార్మి సంఘ అధ్యక్షుడు చామకూర ఆంజనేయులు, కార్యదర్శి బెజ్జరబోయిన మురళి, ముదిరాజ్ సంఘం ఇంచార్జ్ చామకూర నారాయణ, కొరటికల్ ముదిరాజ్ సంఘం సభ్యులు చామకూర పెంటయ్య, చామకూర ముత్తయ్య, చంద్రయ్య, వెంకన్న, స్వామి, రమేష్, అంజయ్య, లక్ష్మీనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరి సహకారంతో తార్పాలిన్ కవర్ల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయ పెల్లి గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు, కురుస్తున్న ఇండ్లకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు కల్లూరి రామచంద్రరెడ్డి సహకారంతో టార్పాలిన్ కవర్ల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు దెబ్బతిన్న కుటుంబాలకు బెడ్‌న రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య, తొలిచుక్క మల్లేశం, మూల నరసింహులు, బత్తిని విజయ తదితరులు పాల్గొన్నారు.

# మొండి చింత తండా, రూప్ల తండాకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి

*తిరుమలగిరి 30 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండలంలోని మొండి చింత తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామాలైన రూప్ల తండాకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ లోతైన గుంతలలో నీటి కుండలుగా మారి రహదారిలలో బాటసారులకు నడవడానికి వీలు లేకుండా ఉన్న రహదారుల్లో స్థానికులతో కలిసి నాట్లు వేస్తూ బతుకమ్మలను వదులుతూ ఆదివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ మాట్లాడుతూ గాదరి కిషోర్ పాలనలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని అభివృద్ధి చేయమని ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారని అన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన తుంగతుర్తి ప్రజల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత కిషోర్‌పై ఉందని వారు గుర్తు చేశారు. మారుమూల గ్రామపంచాయతీ గ్రామాలైన తండాలలో తండా వాసులకు సరైన రహదారులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోంటూ వారి బాధలను ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. కేవలం 200 మంది ఉన్న గ్రామానికి కూడా రోడ్డు వేయాలా అని హేళనగా మాట్లాడడం వారికి సబబు కాదని వారు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో సర్పంచ్‌ను ఏకగ్రీవం చేసుకుంటే 10 లక్షల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలందరు కలిసి సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని పదవి కాలం పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం పాలకుల అసమర్ధతకు నిదర్శనమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా నాయకులు యుగేందర్, ఎంపిటిసి జమ్మిలాల్, రామోజీ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొండ నాగరాజు, ఎన్‌సి తండా గ్రామశాఖ అధ్యక్షులు రవి, మహేష్, కృష్ణ, వంశీ, యశ్వంత్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*శాలిగౌరారం 30 (ప్రభాతవార్త)*




లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు పుట్టిన రోజు వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అన్నదానం చేశారు. కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ క్లబ్ జోనల్ చైర్మెన్ రవిరాల అశోక్, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షులు మారం వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారి గుండ్ల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు దునక వెంకన్న, సత్యనారాయణ, భిక్షం, ప్రణయ్ తరంగ్, శ్రీనివాస్, రమేష్, వీరస్వామి, పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షులు గుని గంగరాములు, సాయిలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఇచ్చిన నోటీసులు అప్రజాస్వామికం

*తుంగతుర్తి 30 (ప్రభాతవార్త)*



ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను రానివ్వద్దని విద్యాశాఖ ఇచ్చిన నోటీసులు అప్రజాస్వామికమని యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొండ రాజు అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కేజీబివి, మోడల్ స్కూల్లో డిఈఓ అనుమతి లేకుండా లోపలికి రానివ్వడానికి పర్మిషన్ లేదని పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర డైరెక్టర్ దేవసేన జారీ చేసిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కెజిబివి, మోడల్ స్కూల్లో పాఠశాల దుస్థితి, విద్యార్థుల యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు నెలలు గడిచిన అందకపోవడం విద్యార్థులకు భోజనం మెను పాటించకపోవడం, మౌలిక వసతులు కల్పించకపోవడం తదితర అనేక సమస్యలు ఉన్నాయని వీటిని ప్రశ్నించకుండా విద్యార్థి సంఘాల, మీడియా గొంతులను నొక్కి వేయడానికి విద్యాశాఖ ఈ విధమైన నోటీసులు ఇచ్చిందని అన్నారు. వెంటనే విద్యాశాఖ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పగిడిమర్రి రాజు మృతి పార్టీకి తీరనిలోటు

*జాజిరెడ్డిగూడెం 30 (ప్రభాతవార్త)*

ప్రజానాట్య మండలి కళాకారుడు, సిపిఎం పార్టీ నాయకుడు పగిడిమర్రి రాజు మృతి పార్టీకి తీరనిలోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పగిడిమర్రి రాజు భౌతికకాయానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. 20 సంవత్సరాలు ప్రజానాట్య మండలిలో పనిచేస్తూ అనేక ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలతో ప్రజలను చైతన్య చేయడంలో అతని పాట ఎంతో దోహదపడిందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన ఇబ్బందులు ఎదుర్కొన్న నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, మండల కార్యదర్శి వజ్జె శ్రీను, కడియం కుమార్, విజయ్, ప్రభాకర్, వీరపాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఎన్నిక పట్ల హర్షం

*తుంగతుర్తి 30 (ప్రభాతవార్త)*

బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపి బండి సంజయ్ ఎన్నిక పట్ల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తను జాతీయ స్థాయిలో అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్‌షా. పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఎండగట్టడంలో సంజయ్ చేసిన కృషికి జాతీయ నాయకత్వం గుర్తింపు ఇచ్చిందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కత్తుల నరేష్, ఉప్పల లింగయ్య, నారాయణదాసు నాగరాజు, సాయికృష్ణ, నవీన్, రఫీక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షుడిగా మధుసుదన్‌రెడ్డి

*నాగారం 30 (ప్రభాతవార్త)*

ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ నిర్వహణలో భాగంగా ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షునిగా పాశం మధుసుదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నరేష్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బుక్క శ్రీనివాస్, యువజన సంఘం మండల అధ్యక్షునిగా చిప్పలపల్లి భార్గవ్, ఉపాధ్యక్షుడిగా విజయ్, కిరణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు ఆరాధ్య ఫౌండేషన్ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. ఫౌండేషన్ పేదలకు సేవ చేయడం కోసం పనిచేస్తుందని సూచించారు. తన ఎన్నికకు సహకరించిన తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పొర్ల నాగరాజు, ప్రసన్న, యశ్వంత్, ఏలేందర్, రాజు, సైదులు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్షేత్రంలో ప్రత్యేక పూజలు

*జాజిరెడ్డిగూడెం 30 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని తిమ్మా పురం గ్రామ శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకం అలంకరణ నిర్వహించారు. అనంతరం మహా సౌర యాగం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి బాబురావు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

*తుంగతుర్తి 30 (ప్రభాతవార్త)*

ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ఆదిలాబాద్ బిజెపి ఎంపి సోయం బాబురావు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సూర్యత తండా గ్రామ సర్పంచ్ లకావత్ యాకునాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులమతాల,తెగల మధ్య కుట్రలకు బిజెపి తెరలేపిందని లంబాడీలపై ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

*తిరుమలగిరి 30 (ప్రభాతవార్త)*




తిరుమలగిరి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం స్థానిక శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన టి.లక్ష్మీనరసింహారావు, కిరణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ గాదరబోయిన సురేష్ యాదవ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కిరణ్, విజయ్‌కుమార్, ఇమ్మడి సోమనర్సయ్య, నరోత్తంరెడ్డి, కొమ్మినేని సతీష్, కృష్ణమాచారి, జలగం రామచంద్రన్‌గౌడ్, అయిత శ్రీనివాస్, సారంగుల నర్సయ్య, లయన్ కాకి వెంకటరెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సోమేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ అనిల్‌కుమార్, గిరిగౌడ్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేత

*అడ్డగూడూరు 30 (ప్రభాతవార్త)*



అడ్డగూడూరు మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన మహ్మద్ గోరిమియా అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ మృతుడి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*జాజిరెడ్డిగూడెం 30 (ప్రభాతవార్త)*



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు రాంబాబు, ధనియాకుల శ్రీనివాస్, తన్నీరు వెంకన్నలు అన్నారు. అర్వపల్లి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జేడీ కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులునాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బందికి న్యాయం చేయాలి

**మేళ్ళచెరువు జూలై 30 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం 25వరోజు కొనసాగిన గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె శిబిరంలో ఎన్ఆర్ఐ జైపాల్‌రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ ్బంది కోరుతున్న న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. గ్రామ పంచాయితీలలో వివిధ స్థాయిల్లోపని చేస్తున్న ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. సమ్మెలో ఉన్న సిబ ్బంది వివిధ రకాల నిరసనకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమ్మెలో అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు,



చినపంగు కోటయ్య, కోడె సత ్యం, సాదా వెంకన్న, కీతవరపు సైదులు, నాగిరెడ్డి, చలమంచి వెంకటేశ్వర్లు, భూక్య సైదా,వీరయ ్య, ఉపేందర్, కిరణ్, నాగరాజు, సైదాచారి, మోషయ్య, భూల క్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ్మ, అప్పమ్మ, కుమారితోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ ్బంది పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిని విమర్శించే స్థాయి జిట్ట బాలకృష్ణారెడ్డికి లేదు

**రాజాపేట ప్రభాతవార్త:**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని విమర్శించే స్థాయి జిట్టా బాలకృష్ణారెడ్డికి లేదని రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు కాయితీ బాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరికి చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి విమర్శించే స్థాయి లేదన్నారు. బీజేపీ పార్టీలో జాయిన్ అయిన దగ్గర నుండి ఎన్నడూ కూడా పార్టీ అభివృద్ధికి పాటుపడకుండా వ్యక్తిగత స్వార్థాలకు పోయి వ్యక్తిగత కార్యక్రమాలు చేసుకుంటూ నేనే తెలంగాణ ఉద్యకారున్నని తనకు తానే ప్రకటించడం జరిగిందన్నారు. భువనగిరి నుండి తెలంగాణ ఉద్యమంలో ఉన్న ఆలే నరేంద్ర పోటీ చేసినప్పుడు భారతీయ జనతా పార్టీ నుంచి జిట్ట బాలకృష్ణ రెడ్డి పోటీ చేయడం జరిగిందని, అప్పుడు తెలంగాణ ఉద్యమంలో ఉన్న నరేంద్ర గుర్తులేదా అని ప్రశ్నించారు. జాతీయ వాదులను ఈ జిల్లాలో పొట్టనబెట్టుకొని చాలామందిని హతమార్చడం జరిగిందని, తెలంగాణ ఉద్యమాల పేరుతో సభాప్రాంగణాలకు జాతీయవాదులను చంపిన వారి పేరు కూడా పెట్టుకోవడంతో జిట్టా ఉద్యమ స్ఫూర్తి ఎలాంటిదో భూవనగిరి ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశానని గొప్పలు చెప్పుకుంటూ ముందుకు వెళ్తున్న బాలకృష్ణారెడ్డి మీద ఎన్ని కేసులు ఉన్నాయి? ఎన్ని ఉద్యమాలు చేసాడు? చెప్పాలని మండల పక్షం తరపున డిమాండ్ చేసారు. డబ్బుల కోసం, పదవి కోసం పనిచేసేవారు తప్ప ఏనాడు తెలంగాణ ప్రజల కోసం కాదని, ఎన్నారైలతోని డబ్బులు కలెక్షన్ చేసుకుని



వాళ్ళ కమిషన్ మీద బ్రతికే చరిత్ర బాలకృష్ణ రెడ్డిదని ఆరోపించారు. వాటర్ ప్లాంట్ పెట్టించిన భువనగిరి ప్రజలకు నేనేదో చేసిన అని చెప్పడమేందని, రాజకీయాలకు రాకముందు బాలకృష్ణ రెడ్డి ఆస్తులు ఎంత, ఇప్పుడు ఎంతమర్రి ఆయన దగ్గర రిపోర్ట్ ఉంటే ప్రజల ముందు పెట్టాలని బహిర్గతంగా మండల పార్టీ తరపున సవాల్ విసురుతున్నామన్నారు. అహర్నిశలు తెలంగాణ గురించి పోరాడి కేంద్ర పార్టీని ఒప్పించి తెలంగాణకు మోజువాని ఓటు ద్వారా సాధించిన చరిత్ర బీజేపీ పార్టీదని, అందులో కిషన్ రెడ్డి ప్రధాన పాత్ర వహిస్తే ఈనాడు కిషన్ రెడ్డిని తెలంగాణ వ్యతిరేకి అనడం చేటన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని బీజేపీ మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తూ, పార్టీ మారితే అభ్యంతరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఎర్రగోకుల వినోద్, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు బూరుగు శేఖర్‌రెడ్డి, కోయ ఉపేందర్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు చిగుళ్ల బీరప్ప, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు సంగెం వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొన్నె విజయ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి కోయ మధు, సంగెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పూజకు అవసరమయ్యే పూలు, పండ్లు, ఆకుల మొక్కలను పెంచాలి

### -ఆలయ ఆవరణలో మొక్కను నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రామకృష్ణ శర్మ

**రాజాపేట ప్రభాతవార్త:**

చెట్ల పెంపకంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని సంరక్షించి పెంచితేనే మానవజాతికి మనుగడ ఉంటుందని రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆయల అర్చక స్వాములు, బ్రాహ్మణోత్తములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తెలిపారు. ఆదివారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు చెట్ల పెంపకానికి కనీసం సంవత్సరానికి ఒక మొక్కనునాటి సంరక్షిస్తే భవిష్యత్తు తరాలకు విలువ కట్టని సంపదను అందించిన వారమవుతామని మానవ మనుగడలో భాగస్వాములం అవుతామని అన్నారు. ఆలయ ఆవరణలో పూజకు అవసరమయ్యే పూలు, పండ్లు, ఆకులు, కాయలు కాసే చెట్లను



పెంచాలని కోరారు. వృక్షో రక్షతి రక్షితః అని ఆయన వివరించారు. ప్రస్తుత నెల రోజులు మొక్కలు నాటే కార్యక్రమానికి పెంచేందుకు పూర్తి అనుకూలమైన వాతావరణమని ఆయన తెలిపారు.

# రాజాపేటలో బీర్ల ఫౌండేషన్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మాలి చంద్రయ్య మృతి చెందగా ఆదివారం కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కేజీల బియ్యం అందజేసి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు పుల్లంగారి పోచయ్య, తిప్పనబోయిన కృష్ణయ్య, కాకల కనకయ్య, ఎర్రవెల్లి నరసింహులు, బాలయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తల్లి విగ్రహానికి వినతిపత్రం

**గుండాల ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వం జొరవ చూపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులు తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కార సాధ ్న



కోసం చేస్తున్న సమ్మె 25వ రోజు కొనసాగిందని, ఈ సందర్భంగా తెలుగు తల్లి విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. మా కష్టాలకు తగ్గ వేతనం అందిస్తూ, మల్టీ పర్పస్ విధానం రద్దు పరుస్తూ చర్చలు జరిపి సమ్మె విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూడిద రాములు, ప్రభాకర్, గిరిబాబు, నరసింహచారి, మల్లయ్య, శ్రీను, ఎల్లయ్య, మథిన్ నరసయ్య, శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**నేరేడుచర్లటౌన్ జూలై 30 ప్రభాతవార్త**



లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా నేరేడుచర్ల లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 170 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ్సక్లబ్ అధ ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి లింగబోయిన రామకృష్ణ, జిల్లా చైర్మన్ బట్టు మధు, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, సభ్యులు కర్రి సూరిబాబు, లక్ష్మా రెడ్డి, విశ్వనాధం, ఎస్‌కె.యూసుఫ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి వానరం మృతి

**నేరేడుచర్లటౌన్ జూలై 30 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని నర్సయ్యగూడెంలో ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలివానరం మృతి చెందింది. మృతి చెందిన వానరానికి విద్యుత్ హెల్పర్ జంపాల రాకేష్ వానరానికి సాంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

# కల్లూరు గ్రామ పంచాయితీకి ఫ్రీజర్ బహుకరణ

**నేరేడుచర్లటౌన్ జూలై 30 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో పుట్టి పెరిగిన కొంజేటి సత్యనారాయణ వృత్తిరీత్యా హైద్రాబాద్‌లో స్థిరపడినప్పటికీ సొంత గ్రామం మీద ప్రేమతో ఆయన తల్లిదం డ్రులైన కొంజేటి స్వరాజమ్మ సీతారామయ్యల జ్ఞాపకార్థం గ్రామ పంచాయితీకి రూ.60వేల విలువగల బాడీ ఫ్రీజర్‌ను ఆదివారం గ్రామ పంచాయితీకి అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఎక్కడ ఉండి ఎంత సంపాదించినా మన కన్న ఊరుకి ఎంతో కొ ంత సాయం చేయాలని అది ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, కార్యదర్శి పద్మ, మాజీ వైస్ ఎంపిపి మాధవరావు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ కరుణాకర్‌రావు, మట్టయ్య, ప్రవీణ్, అక ్కయ్యబాబు, ఎల్లయ్య, హుసే ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్ట్ 1న సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా సదస్సు, ర్యాలీ

**నేరేడుచర్లటౌన్ జూలై 30 ప్రభాతవార్త**

ఆగష్ట్ 1న నేరేడుచర్లలో సిపిఐఎంఎల్ ప్రజాపంధా నియోజకవర్గ సర్వసభ్య సమావేశం, ర్యాలీ నిర్వహిస్తున్నట్లుఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ తెలిపారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో మాటా ్లడుతూ8స ంవత్సరాల నుంచి పేదలు ఇళ్ల స్థలాల కోసం పోరాడ ుతుంటే ఎమ్మెల్యే స్పంది ంచకుండా ఉండటం విడ్డూర ంగాఉందని అన్నారు. పేదలకు డబల్ బెడ్‌రూంలు, దళితులకు 3 ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీఇవ ్వకుండా ప్రజలను



మోసం చేస్తున్నారన్నారు. దళితబంధు, బిసి బంధు వివిధ బంధుల పేరుతో నిజమైన అర్హులకు అందడం లేదన్నారు. ఈ సమస్యల పరిషా ్కరం కోసం ఆగష్ట్ 1న నేరేడుచర్లలో నిర్వహించే సదస్సును,ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసా పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, వాసా కర్ణాకర్, పావని, సత్యక్క తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్‌గౌడ్**

**కట్టంగూర్, జూలై 30, ప్రభాతవార్త**



చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కలి ్పంచాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కట్టంగూర్ మండలకేంద్రంలోని హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్‌గౌడ్ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా ఎస్‌సి,ఎస్‌టి, బిసిలకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని, దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని, బడ్జెట్లో బీసీలకు 5లక్షల కోట్లు కేటాయించాలన్నారు. బీసీలంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి. ఈప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు ఆరు శాతం కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. బీసీల మీద ఏమాత్రం ప్రేమ ఉన్న తక్షణమే ఇప్పుడు నడుస్తున్నటువంటి పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లుని పెట్టి ఆమోదించి బీసీలకు వచ్చే సాధారణ ఎలక్షన్లలో బీసీలకు కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మలగోటి శివకుమార్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగు నరేష్‌గౌడ్,కొంపెల్లి రామన్నగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి,ఎరుకల లక్ష్మణ్‌గౌడ్,పోగుల రాజు, నవీన్, శంకర్, ఎల్లయ్య,సైదులు,సాయి, గిరి, మహేష్,హరీష్‌నంద పాల్గొన్నారు.




## తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ గ్రామ సందర్శన

**కట్టంగూర్, జూలై 30, ప్రభాతవార్త**



పాఠశాలల్లో 30మంది విద్యార్థుల కన్నా తక్కువ మంది విద్యార్థులున్నారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మూసి వేయాలని అధికారులు ఆదేశించిన నేపథ్యంలో ఆదివారం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పరడ గ్రామాన్ని సందర్శించింది. గ్రామ సర్పంచి పుట్ట సృజనావెంకట్‌రెడ్డి,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దడిపెల్లి జానయ్యతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత ్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ విద్యనందించే బాధ్యత నుంచి నుండి తప్పుకుని విద్యను ప్రయివేట్‌రంగానికి అప్పజెప్పాలని చూస్తుందన్నారు. అందువల్లనే పరిధి దాటి గ్రామగ్రామానికి ప్రయివేట్ పాఠశాలల బస్సులు వచ్చి విద్యార్థులను తరలిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మూతపడిన తర్వాత ప్రయివేట్ పాఠశాలలు ఇబ్బడిమబ్బడిగా ఫీజులన పెంచితే తీవ్రంగా ఇబ్బంది పడేది హరిజన,గిరిజన,బడుగు,బలహీనవర్గాల పిల్లలేనన్నారు.ప్రతి తల్లిదండ్రి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని వాటిని బలోపేతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ ఖర్షిద్‌మియా, పి.వెంకులు,కట్టంగూర్ మండలశాఖ బాధ్యులు ఇమ్మడి జగతి, పిడిఎస్‌యు బాధ్యులు చారి,ఎఐఎస్‌ఎఫ్ జిల్లా శాఖ బాధ్యులు మురళి, ఉపాధ్యాయులు నర్సయ్య, మాజీ సర్పంచి టేకుల శ్రీను,జీడిపెల్లి ఉపేందర్‌రెడ్డి,పరడ శ్రీను, మణికంఠ, రత్నం జగదీష్,రత్నం,చక్రి,కొండ విష్ణు,కల్యాణి,మౌనిక పాల్గొన్నారు.

## గౌడ కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తా

**సంజయ్‌దాస్‌గౌడ్**

**చిట్యాల, జూలై 30 ప్రభాతవార్త**



గౌడ కుటుంబ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని గౌడ సంఘం మండల అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన చిట్యాల పట్టణ గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గౌడ కుటుంబాల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, గౌడ కుటుంబ సభుయలు రాజకీయంగా, ఆర్ధికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. చిట్యాలలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు రూ. 50 వేలు, దేవాలయ ప్రాంగణంలో రేకుల షెడ్డు నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ధర్మభిక్షం విగ్రహానికి మారగోని ఆంజనేయులు బ్రదర్స్, మారగోని శ్రావణ్ రూ. 50 వేలు విరాళం ప్రకటించగా ప్రహారీ గోడ నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం అందజేశారు. అనంతరం పాత చిట్యాల గౌడ సంఘం కార్యవర్గాన్ని కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ రద్దు చేసి నూతన అడహక్ కార్యవర్గాన్ని ప్రకటించారు. సభ్యులుగా మారగోని ఆంజనేయులుగౌడ్, రేగులగడ్డ నర్సింహగౌడ్, పెద్దగోని మల్లయ్యగౌడ్, మేకల శివగౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, పల్లె శ్రీధర్‌గౌడ్, కూనూరు అంజయ్యగౌడ్, కూనూరు భిక్షంగౌడ్, మేకల అంజన్‌కుమార్‌గౌడ్, పబ్బతి సత్యనారాయణగౌడ్, మేకల సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి. నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు

**సూర్యాపేట కల్చరల్, జూలై 30 ప్రభాతవార్త**




ప్రముఖ కవి, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జ్ఞాన సరస్వతి సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బాలభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత విభావరి నిర్వహించారు. సూపరింటెండెంట్ బి. రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, డీఎస్పీ నాగభూషణం, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణలు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ సి. నారాయణరెడ్డి తెలుగు భాషను, యాస, ప్రాస నేర్పడంతో పాటు సాహిత్యపు వెలుగులను తన విశ్వంభర రచనల ద్వారా విశ్వవ్యాప్తం చేసి సుప్రసిద్ధ కవిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. అనంతరం పలువురు సినారె సినీ గేయాలను ఆలపించి ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో బుర్రి శ్రీరాములు, గుండా రమేష్, అబ్రహాం, సరిత, రోజాదేవి, సైదులు, పల్లె కిషోర్, చింతలపాటి చిన శ్రీరాములు, ధైద వెంకన్న, హమీద్‌ఖాన్, అనల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పలువురు నాయకులు సి. నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## షేక్ రఫీ మృతితో డిండిలో విషాదఛాయలు

**డిండి,జూలై 30, ప్రభాతవార్త**

డిండి మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మైనార్టీ పట్టణశాఖ అధ్యక్షులు షేక్ రఫీ(42) ఆదివారం గుండెపోటుతో మృతిచెందడంతో డిండిలో విషాయఛాయలు అలముకున్నాయి. కాగా షేక్ రఫీ బిఆర్ఎస్‌లో మంచి చురుకుగా ఉండటంతోపాటు అందరితో కలగొలుపుగా ఉండేవాడు. ఆయన మృతిపట్ల డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసి బూషిపాక వెంకటయ్య, ఉపసర్పంచి నూకం వెంకటేశం, పట్టణశాఖ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్,మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎం.ఏ.ఖలీమ్, నాయకులు బాధమోని శ్రీనివాస్‌గౌడ్, మహ్మద్ రషీద్, బొల్లె శైలేష్, ఎం.ఏ.ఖాదర్, తండు చంద్రయ్య,ముడావత్ రవి,అబ్దుల్ ఖయ్యూమ్, పీర్ మహ్మద్, మహ్మద్ అబ్దుల్లా, షేక్ చాంద్‌పాష, మహ్మద్ బాసిత్, మహ్మద్ ఆయూబ్, నూనె జనార్ధన్, షేక్ నసీర్, షేక్ ఉమర్, నిరంజన్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఉత్తేజపరిచే మన్‌కీ బాత్

**చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన మన్‌కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజలను ఉత్తేజ పరు స్తుందని బిజెపి 62వ బూత్ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ నార్సింగ్ వెంకటేష్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆయన నివాసంలో ఆదివారం మన్ కీ బాత్ కార్య క్రమాన్ని బిజెపి నాయకులతో కలిసి వీక్షించారు. అనంతరం వెంకటేశం మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమం చాలా గొప్పదని, వివిధ రాష్ట్రాల ప్రజలు వేర్వేరు అంశాలపై వారి అనుమానాలను, సూచనలను ప్రధానితో పంచుకుంటారన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అచ్చిన వెంకటేశం, బొబ్బల కృష్ణారెడ్డి, వైష్ణవి, శిల్ప, అనూష, పూజ, తేజ తదితరులు పాల్గొన్నారు.

## పన్నెండేళ్లకు కలుసుకుని.... ఆప్యాయంగా పలకరించుకుని

**చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త**



మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు నార్కెట్‌పల్లిలోని వివేరా హోటల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారంతా ఒకే దగ్గరికి చేరి ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బాల్య స్నేహితుల కలయికతో ఆనందంగా ఉన్నారు. ఒకరికొకరు స్వీయ చిత్రాలు తీసుకుని ఆట పాటలతో రోజంతా సందడిగా గడిపారు. సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం జ్ఞాపికలు ఒకరికొకరు అందజేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాల మౌనిక, మట్టిపల్లి జ్యోతి, నర్ర వనజ, దండ దివ్య, సాగర్ల రాధిక, నందిపాటి మౌనిక, పల్లపు మంజుల, అంజనపల్లి రజని, మేడి హరికృష్ణ, నర్ర సంతోష్‌రెడ్డి, మట్టిపల్లి లింగస్వామి, జాల రాజు, శివ, సంకు చరణ్, చిన్నపాక వెంకన్న, జాల శ్రీశైలం, దూదిగామ ప్రకాష్, ఎం. సైదులు, సిరిబోయిన రవికిరణ్, సాయికుమార్, దూదిగామ శివ పాల్గొన్నారు.

## జనసేన మండల పార్టీ అధ్యక్షులుగా బండారు వెంకన్న

**కట్టంగూర్, జూలై 30, ప్రభాతవార్త**



మండలంలోని పామన్‌గుండ్ల గ్రామానికి చెందిన బండారు వెంకన్న జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం కట్టంగూరులో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో నకిరేకల్ జనసేన పార్టీ ఇన్‌చార్జి చెరుకుపల్లి రామలింగం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధి కోసం సామాజిక సేవ లక్ష్యంగా కార్యచరణ ఉంటుందన్నారు.సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేయడం లక్ష్యంగా జనసేన ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో పుచ్చకాయల మణికుమార్‌రెడ్డి,పంతంగి శ్రీకాంత్, గుండాల ప్రశాంత్, గుండాల పురుషోత్తం,బండారు లింగస్వామి,పెద్దపార్టీ ఉదయ్,పంతంగి ఉదయ్, పాశం రాజు, బండారు కిరణ్, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**డిండి, జూలై, 30 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన డిండి(గుండ్లపల్లి)లోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు 1977-1978 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన వారు ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం ఘనం జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు,మెమొంటలోలతో ఘనంగా సన్మానించి ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ దాదాపు సంవత్సరాల తర్వాత పదో తరగతి బ్యాచ్ మళ్ళీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా వారు డిండి ఉన్నతపాఠశాలకు చెందిన సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకోవాలని తీర్మానించారు. పాఠశాలలో మంచినీటి వసతితోపాటు, గ్రామంలో వృద్ధాశ్రమము ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు.

# సంహారం వద్దు సంస్కరణ ముద్దు

**ఆయుష్షు పెంచనున్న శాఖాహారం**

**మెగా శాఖాహార ర్యాలీలో మంత్రి జగదీష్‌రెడ్డి**




ప్రభాతవార్త, సూర్యాపేట : నేటి సమాజానికి కావాల్సింది సంహారం కాదని సంస్కరణ అవసరమని ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి శాఖాహారం ఎంతగానో దోహదం చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం జమ్మిగడ్డ పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూమెంట్, పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్టు హైద్రాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా శాకాహార ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. వందలాది మంది శాఖాహారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ హింసా చోడో, హంసా పకడో సిద్ధాంతంతో దేశాన్ని అహింసాయుత దేశంగా మార్చేందుకు బ్రహ్మర్షి పత్రీజీ నేతృత్వంలో పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. సంహారాన్ని వీడి సంస్కరణ అమలు చేయాలన్నారు. శాఖాహారం తీసుకుంటే ఆయుష్షు పెరుగుతుందని, కూరగాయల్లో ఫైబర్, పోషకాలు, విటమిన్లు, మినరల్స్ శరీరానికి కావాల్సిన మోతాదులో ఉంటాయన్నారు. వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందన్నారు. శాకాహారులు స్లిమ్‌గా ఉంటారన్నారు. కొవ్వు శాతం తక్కువగా ఉంటుందని, శాకాహారానికి అలవాటు పడితే బరువు కూడా తగ్గుతారన్నారు. కూరగాయలు అధికంగా తీసుకోవడంతో రక్తప్రసరణ సక్రమంగా జరిగి గుండె, ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. కూరగాయల్లో ఐరన్ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగోని వెంకటనారాయణగౌడ్, ఇమ్మడి సోమనర్సయ్య, ఉప్పల ఆనంద్, జుట్టుకొండ సత్యనారాయణ, తోట శ్యాం తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని పద్మశాలి భవన్‌లో పద్మశాలి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీతో పాటు ప్రతిభా పురస్కారాలను ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అందజేశారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఈ పురస్కారాలను అందుకున్నారు. వివిధ రంగాల్లో ప్రతిభను చాటుతున్న పద్మశాలి ప్రతిభావంతులను మంత్రి సన్మానించారు. పట్టుదలతో ప్రతి పనిలో అద్భుతాలు సాధించవచ్చన్నారు. తోటి వారికి సహాయపడడం గొప్ప విషయమన్నారు. పద్మశాలి సేవా ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. త్వరలోనే పద్మశాలి భవన్‌కు స్థలాన్ని కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పలు రంగాల్లో ప్రతిభను చాటిన పద్మశాలి ప్రతిభావంతులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ చింతకింది మల్లేశం, సీపీవో గూడ వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, న్యాయవాది కిరణ్‌కుమార్, సుదర్శన్‌లను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గండూరి ప్రకాష్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, చంద్రశేఖర్, గండూరి కృపాకర్ పావని, పెండెం వెంకటేశ్వర్లు, పాండు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో ఆర్‌టీసి ఉద్యోగి టిఎంయు సీనియర్ నాయకులు బెల్లి నర్సయ్య పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఆర్‌టీసి అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి ఆయన ఎంతగానో కృషి చేశారని మంత్రి పేర్కొన్నారు. సమాజాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు విశ్రాంత ఉద్యోగులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి కరుణాకర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# దారి మళ్లించిన ధాన్యంపై విజిలెన్స్ ఆరా

**– ఉక్కిరిబిక్కిరి అవుతున్న మిల్లర్లు**

**– తవ్విన కొద్దీ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం**




గుండాల ప్రభాతవార్త : ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంతో చోటు చేసుకున్న తూకాల వ్యత్యాసంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి కూపీ లాగుతున్నారు. ఆరుగాలం చమటోడ్చి పండించిన వరి ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లు అడ్డగోలుగా అందినకాడికి దోచుకున్న సంఘటనలపై ఇటీవల ప్రభాతవార్త వరుసగా అందినకాడికి దోచేసిన కొంతమంది మిల్లర్లు, తీగ లాగితే కదులుతున్న డొంక అనే ప్రత్యేక శీర్షికలతో వార్త కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చింది. దీంతో విజిలెన్స్ ఎస్పీ అన్నపూర్ణ సారథ్యంలో తరుగు, తాలు పేరు మీదు తూకాల్లో క్వింటాలుకు రెండు నుండి ఐదు కిలోల చొప్పున కటింగ్ చేసిన వ్యవహారాలపై కూపీ లాగేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారు. ఇటీవల విజిలెన్స్ జిల్లా సూపరిండెంట్ గ్రామాల్లో పిఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఎంత ధాన్యాన్ని తూకం వేసి ఏఏ మిల్లులకు పంపించారో అందుకు సంబంధించిన ట్రక్ షీట్ వివరాలు, మిల్లుల నుంచి తిరిగి వచ్చిన ట్రక్ షీట్ల వివరాలు లిఖితపూర్వకంగా ఇవ్వాలంటూ జిల్లా విజిలెన్స్ అధికారులు లిఖితపూర్వకంగా డిసిఓ, డిఆర్‌డిఏ అధికారులకు అందజేశారు. దీంతో జిల్లా డిసిఓ కార్యాలయం అధికారులు, డిఆర్‌డిఏ అధికారులు కేంద్రాల ద్వారా ఎన్ని బస్తాలు మొదట కొనుగోలు చేస్తే, మిల్లులు తూకం, తరుగు పేరిట కటింగ్ చేసిన ట్రక్ షీట్ వివరాలను పూర్తి నివేదిక రూపంలో జిల్లా విజిలెన్స్ అధికారులకు అందజేసే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది. ఇది ఇలా ఉంటే పాలు తరుగు పేరిట సుమారుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 50 కోట్లకు పైబిలుకు విలువ చేసే ధాన్యాన్ని కటింగ్ చేసే రైతుల నోట్లో మట్టి కొట్టిన కొంతమంది మిల్లర్ల బాగోతాల బండారాన్ని ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. తూకాల్లో చోటు చేసుకున్న వ్యత్యాసం పరిణామాలపై కొనుగోలు నిర్వాహకులకు ఇటీవల షోకాజు నోటీసులు డిసిఓ జారీ చేశారు. జారీ చేసినట్లు తెలిసింది. జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 228 పిఏసిఎస్, 83 ఐకేపీ, 10 ఎఫ్ పీఓ కేంద్రాలుగా ప్రారంభించగా, వాటి ద్వారా జిల్లాలో సుమారుగా 43 వేల 924 మంది రైతుల నుంచి 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అందుకుగాను ప్రభుత్వం నుంచి సుమారుగా రూ.790 కోట్లను రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిసింది. ఇందులో ఏ గ్రేడ్ కింద 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, బి గ్రేడ్ కింద 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు అధికారులు తయారు చేసిన గణంకాలు వెల్లడిస్తున్నాయి. తాలు, తరుగుల పేరుతో బస్తాకు రెండు కిలోల చొప్పున కింటాలుగా 5 కిలోల చొప్పున జబర్దస్త్‌గా ముక్కుపిండి రైతుల ధాన్యాన్ని కటింగ్స్ చయడంతో అందుకు గల కారణాలపై విజిలెన్స్ ఉన్నతాధికారుల ప్రత్యేక దృష్టి సారించారు. యాదాద్రి జిల్లాలో జైనపల్లి కొనుగోలు కేంద్రంలో సుమారుగా 13వేల893 క్వింటాలు ధాన్యం కొనుగోలు చేస్తే అందులో సుమారుగా 4547 క్వింటాలు, అలినగర్ కొనుగోలు కేంద్రంలో 14వేల 143 క్వింటాలు ధాన్యం కొనుగోలు చేస్తే అందులో 4469 క్వింటాలు, గుండాల మండలం మసానిపల్లి కొనుగోలు కేంద్రంలో 6351 క్వింటాలు తూకం వేస్తే అందులో 202 క్వింటాలు, ఇక్కుర్తి కొనుగోలు కేంద్రంలో 9016 క్వింటాలు ధాన్యం తూకం వేస్తే అందులో 2555 క్వింటాల్లా ధాన్యం తాలు, తరుగు పేరిట కటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. గుండాల మండలంలోని 10 పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా 1లక్ష95వేల80 బ్యాగులను కొనుగోలు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో సుమారుగా 3288 బ్యాగులు కటింగ్స్ చేసినట్లు తెలుస్తోంది. తాలు, తరుగు పేరిట ఏ మిల్లు ఎన్ని క్వింటాల ధాన్యం కటింగ్ చేసిందో పూర్తి బండారం విజిలెన్స్ అధికారుల విచారణలో బట్టబయలు కానుంది.

## అభివృద్ధికి ఆమడ దూరంలో

# అంతంపేట గిరిజన తండాలు!



మర్రిగూడ, జూలై 30 ప్రభాతవార్త : అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన తండాలు బిక్కుబిక్కుమంటున్నాయన్న నిదర్శనం గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామపంచాయితీ పరిధిలోని ఆవాస గిరిజన తండాల్లో చోటుచేసుకుంది. అభివృద్ధికి నోచుకోకపోవడంతో కనుచూపు మేరలో కనిపిస్తున్నాయి. అంతంపేట గ్రామపంచాయితీ పరిధిలో ఆవాస తండా రంగంతండా, హాజినా తండ, దేవ్లాతండా, రాగ్యా తండాలలో 260 కుటుంబాలకు గాను 750కు పైగా ఓటర్లు నివసిస్తున్నారు. మేజర్ గ్రామపంచాయితీగా పేర్కొన్న అంతంపేట గ్రామపంచాయితీ మునుగోడు ఉప ఎన్నికల నుండి మర్రిగూడ మండలం నుండి గట్టుప్పల్ మండలంలోకి చేరింది. అయితే మునుగోడు ఉప ఎన్నికలలో అధికార పార్టీకి చెందిన, ప్రస్తుత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రోడ్ల మరమ్మత్తులు పూర్తి స్థాయిలో చేపడతానని ఇచ్చిన హామీలు పూర్తిగా అమలుకు నోచుకోలేదని ఆయా తండాల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో అనారోగ్యం, ఆపదలకు గురైనప్పటికీ వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నామని రంగంతండా, హాజినా తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తండాలలో రోడ్డు, వైద్యం, విద్య సౌకర్యాలు ఆమడ దూరంలో ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యేకు తెలిసినప్పటికీ మరమ్మత్తులు చేపట్టకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యమేనని సంబంధిత తండాల మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిక్కుబిక్కుమంటూ జీవితం గడపడంలో గత కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాజినా తండాలో సీఎం కెసిఆర్ ప్రకటించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కల్పించకపోవడంతో నేటికీ పూరి గుడిసెల్లో తండా వాసులు జీవిస్తున్న విషయం తెలిసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. కాగా తరతరాలుగా నమ్ముకున్న, దున్నుకున్న సర్వే నెంబర్ 216 ఉప్పలగట్టు పరిధిలో 680 ఎకరాలు కబ్జా కోసం మునుగోడు, మర్రిగూడ మండల ప్రజాప్రతినిధులు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పోరంబోకు భూముల నుండి తరలివెళ్లాలని కొంత మంది మర్రిగూడ మండల ప్రజాప్రతినిధులు సైతం బెదిరిస్తూ అక్కడి నుండి ఖాళీ చేయాలంటూ అర్ధరాత్రి వేళల్లో మారణాయుధాలతో తమను బెదిరిస్తున్నారని హాజినాతండా వాసులు 50 మందికి పైగా ప్రభాతవార్త ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు అధికారకం పట్టా పాస్ బుక్‌లు జారీ చేసి తమకేమీ తెలియదంటూ చేతులు దులుపుకోవడం అధికార ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు వత్తాసు పలకడం సిగ్గుచేటుగా మారిందని ఆయా గిరిజన తండాలు ఆవేదన వ్యక్తం చేయడం కొసమెరుపు. అంతే కాకుండా ఈ విషయంపై గట్టుప్పల్ మండల తహసీల్దార్, ఎస్ఐ, ఆర్డీవో, కలెక్టర్‌లకు ఫిర్యాధు చేసినప్పటికీ గిరిజన తండా ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.



